ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

FRIDAY 29 TH AUGUST 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 153 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం 29 ఆగస్టు 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 153 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

విద్యాసంస్థలకు సెలవులు ప్రకటన



# అల్పపీడనంతో అతలాకుతలం

**-కామారెడ్డి,మెదక్ జిల్లాల్లో తీరని నష్టం**
**-రోడ్లు, కల్వర్లుకు గండ్లు..రాకపోకలు అంతరాయం**
**-నీట మునిగిన దాదపు అన్ని పంటలు**
**-ఊళ్లన్నీ చెరువుల్లా మారడంతో ప్రజల అవస్థలు**
**-డ్రోన్ల ద్వారా ఆహార పొట్లాల అందచేత**
**-ముమ్మరంగా సహాయక కార్యక్రమాలు**

నిజామాబాద్,ఆగస్ట్28:
అల్పపీడనం అతలాకుతలం చేసింది. అల్పపీడన ప్రభావంతో కామారెడ్డి, మెదక్, నిర్మల్ జిల్లాల్లో మంగళవారం రాత్రి నుంచి బుధవారం రాత్రి వరకు కుంభవృష్టి కురియడంతో భారీ నష్టం జరిగింది. చెరువుల, కాలువులు పొంగిపొర్లాయి. కల్వర్లు, రోడ్లు తెగాయి. ముఖ్యంగా కామారెడ్డి, మెదక్ జిల్లాలు భారీ వర్షాలతో ఉక్కిరిబిక్కిరి అయ్యాయి. తెలంగాణలోని పలు ప్రాంతాల్లోనూ అత్యంత భారీ వర్షాలు కురిశాయి. భారీ వర్షాల నేపథ్యంలో కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. కామారెడ్డి జిల్లాలో కురిసిన భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. వాగులు, వంకలు పొంగిపొర్లాయి. పంట పొలాలు, నివాస ప్రాంతాలు చెరువులను తలపించాయి. దాదాపు పంటలన్నీ దెబ్బతిన్నాయి. కామారెడ్డి -భిక్కనూర్ పోటెత్తడంతో భారీ గండిపడింది. దీంతో అధికారులు రైళ్ల రాకపోకలను నిలిపివేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో వాగు పొంగడంతో కార్లు వరద ప్రవాహంలో కొట్టు-కుపోయాయి. హౌసింగ్ బోర్డు కాలనీలో ఇళ్లలోకి నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కామారెడ్డి, మెదక్ జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో గురువారం ప్రభుత్వ, ప్రైవేటు- విద్యాసంస్థలకు అధికారులు సెలవులు ప్రకటించారు. మెదక్, నిర్మల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- వాతావరణశాఖ పేర్కొంది. భారీ వర్షాలు, వరదల ప్రభావిత ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహించ నున్నారు. మరోవైపు భారీ వర్షాల దృష్ట్యా తెలంగాణ వర్సిటీ- పరిధిలో పరీక్షలు వాయిదా పడ్డాయి. శుక్రవారం యథాతథంగా పరీక్షలు నిర్వహించనున్నట్లు- వీసీ యాదగిరిరావు పేర్కొన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో



# భారీ వర్షాలపై ప్రభుత్వం అప్రమత్తం

**పాడుబడ్డ ఇళ్లల్లో ప్రజలను ఖాళీ చేయించాలి**
**విద్యుత్ ప్రమాదాలు జరక్కుండా చర్యలు**
**వాగులు, కాజ్‌వేల వద్ద రాకపోకల పరిశీలన**
**తక్షణ చర్యలకు సిఎం రేవంత్ ఆదేశం**

హైదరాబాద్,ఆగస్టు 28:
హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. పురాతన ఇళ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీఎం అధికారులను ఆదేశించారు. వినాయక మండపాల సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లతో భక్తులకు ప్రమాదం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాన్స్ కో సిబ్బందిని ఆదేశించారు. హైదరాబాద్‌లో హైడ్రా, జీహెచ్ఎంసీ, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక, పోలీసు సిబ్బంది సమన్వయం చేసుకుంటూ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీఎం పేర్కొన్నారు. నదులు, వాగులపై ఉన్న లోతట్టు- కాజ్‌వేలు, కల్వర్టులపై నుంచి నీటి ప్రవాహాలు ఉంటే అక్కడ రాకపోకలు నిషేధించాలని సీఎం ఆదేశించారు. చెరువులు, కుంటలకు



# క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ వేదికగా మారాలి

**జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో తెలంగాణ నిలవాలి**
**క్రీడా విధానం, క్రీడల ప్రోత్సాహం విషయంలో మనవైపే చూడాలి**
**గ్రామస్థాయి నుంచి క్రీడాకారులకు తర్ఫీదు**
**అన్ని రకాల వసతులు, బడ్జెట్ కేటాయింపులకు సిద్ధం**
**తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డు మొదటి సమావేశంలో సిఎం రేవంత్**

హైదరాబాద్,ఆగస్ట్28
: క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ దికగా మారాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. తెలంగాణకు ఐటీ- సంస్కృతి ఉందని... రాష్ట్రంలోని ప్రతి కుటుంబం తమపిల్లలు ఐటీ- రంగంలో ఉండాలనికోరుకుంటున్నారని... అలానే క్రీడా సంస్కృతి రావాలని తాను అభిలషిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఖేలో ఇండియా, కామన్ వెల్త్, ఒలింపిక్స్ ఇలా ఏ పోటీలు నిర్వహించినా వాటిలో తెలంగాణకు అవకాశంకల్పించాలని తెలంగాణ స్పోర్ట్స్ హబ్ తీర్మానం చేసింది. రాష్ట్రంలో స్టేడియాల నిర్వహణ, వసతులు మెరుగుపర్చడం, కోచ్‌లు, -ట్రైనర్‌లకుశిక్షణ, క్రీడా పాలసీలో వివిధ అంశాలపై ప్రణాళికరూపకల్పన, అమలుకు సబ్‌మిటీల ఏర్పాటుకు బోర్డు తీర్మానాలు చేసింది. తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డు మొదటి సమావేశం హైదరాబాద్‌లో గురువారం జరిగింది. సమావేశంలోముఖ్యమంత్రి రేవంత రెడ్డి మాట్లాడుతూ జాతీయ,



# వర్ష నష్టాలపై ప్రాథమిక అంచనా వేయండి

**నష్టాలపై నివేదికలు వెంటనే అందచేయండి**
**సంబంధిత శాఖల అధికారులకు సిఎస్ సూచన**

హైదరాబాద్,ఆగస్ట్28:
రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రాథమిక నివేదికను వెంటనే సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావు సంబంధిత శాఖల కార్యదర్శులను ఆదేశించారు. రాష్ట్రంలో గత కొద్దీ రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలవలన



# భారీ వర్షాలతో పలుచోట్ల రోడ్లకు గండ్లు

**రోడ్లు దెబ్బతిన్న ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు**
**తక్షణ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలి**
**అధికారులను ఆదేశించిన మంత్రి కోమటిరెడ్డి**

హైదరాబాద్,ఆగస్ట్28: భారీ వర్షాలతో పలుచోట్ల రోడ్లకు గండ్లు పడ్డందున, రోడ్లు దెబ్బతిన్న ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, తక్షణ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశించచారు. రాష్ట్ర వ్యాప్తంగా అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆర్ అండ్ బి అధికారులను అలెర్ట్ గా ఉండాలని ఆదేశించారు. గురువారం నాడు ఆర్ అండ్ బి అధికారులతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో క్షేత్ర స్థాయి పరిస్థితులను ఆర్ అండ్ బి శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి, సిరిసిల్ల,



# అల్పపీడనంతో అతలాకుతలం

అధికంగా వరద రావడంతో పోచారం ప్రాజెక్టు కట్ట కోతకు గురి అయింది. బుధవారం రాత్రి వరద నీరు అధికంగా రావడంతో అలుగు సమీపంలో కట్ట కోతకు గురి అయిందని నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. దానితో ప్రాజెక్టుకు ఎలాంటి ప్రమాదం లేదని నీటిపారుదల శాఖ డీఈ వెంకటేశ్వర్లు చెప్పారు. కోతకు గురైన ప్రాంతంలో ఇసుక బస్తాలను వేయిస్తామని పేర్కొన్నారు. దోమకొండ మండలం సంగమేశ్వర్ ఎడ్లకట్ట వాగు సమీపంలో వరదలో చిక్కుకొని కారుతో సహా తండ్రీకొడుకులు వాగులో కొట్టుకుపోయారు. దోమకొండకు చెందిన ఆర్ఎంపీ డాక్టర్ మేక చిన్న హరిశంకర్, ఆయన కుమారుడు మహేశ్ తమ కారులో.. గోడకూలి మృత్యువాత పడ్డ తన మేనల్లుడి అంత్యక్రియల కోసం వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. కారుపై కూర్చొని సాయం చేయాలంటూ సైగలు, అరుపులు చేశారు. ఇది గమనించిన సంగమేశ్వర్ గ్రామస్థులు జేసీబీ సాయంతో కాపాడేందుకు ప్రయత్నించారు. కానీ సాధ్యం కాలేదు. ప్రవాహంలో కొట్టు-కుపోతూ చివరకు చెట్టు-ను పట్టు-కొని అలాగే ఉండిపోయారు. దాదాపు 9 గంటల నరకయాతన అనుభవించిన అనంతరం వరద ఉద్ధృతి తగ్గడంతో వ్యవసాయ భూముల నుంచి పాక్కుంటూ బయటకు వచ్చారు. వారు సురక్షితంగా బయటపడటంతో గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు. కామారెడ్డి- ఎల్లారెడ్డి మార్గంలో లక్ష్మాపూర్ గ్రామం వద్ద రోడ్డు కోతకు గురైంది. రాజంపేట మండల కేంద్రంలో వర్షానికి గోడ కూలి యువ వైద్యుడు మృతి చెందాడు. రాజంపేటకు చెందిన వినయ్ (28) గుండారం పల్లె దవాఖానాలో వైద్యుడిగా పని చేస్తున్నారు. భారీ వర్షానికి రాజంపేటలోని దేవుని చెరువు కట్ట తెగి వినయ్ ఇంట్లోకి వరద నీరు చేరింది. నీటిని బయటకు మళ్లించేందుకు గడ్డపారతో గోడకు రంధ్రం చేస్తుండగా ప్రమాదవశాత్తూ గోడ కూలి మీద పడటంతో వైద్యుడు వినయ్ అక్కడిక్కడే మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. రాజంపేట మండలంలోని 3 తండాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. బీబీపేట మండలంలో 9 మంది యువకులు చెరువు కట్టపై ఇరుక్కు పోయారు. కామారెడ్డి జిల్లా తిమ్మారెడ్డిలోని కల్యాణి వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. వాగుపై బొగ్గు గుడిసె సమీపంలో బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడుతున్న ఆరుగురు కార్మికులు వరదలో చిక్కుకున్నారు. ఈ వరద కారణంగా కామారెడ్డి- భిక్కనూర్ సమీపంలో రైలు పట్టాల కింద గండిపడింది. దీంతో రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. ఉమ్మడి ఆదిలాబాద్‌లోని బుధవారం రాత్రి పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. భారీ వర్షాల నేపథ్యంలో గురువారం ఆదిలాబాద్, నిర్మల్, కుమురం భీం జిల్లాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు అధికారులు సెలవులు ప్రకటించారు. కడెం ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తి 20వేల క్యూసెక్కుల నీటిని కిందికి విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకున్న వారికోసం డ్రోన్ సహాయంతో ఆహార పదార్థాల చేరవేత చేపట్టారు. అల్పపీడన ప్రభావంతో మెదక్ జిల్లాలో భారీ వర్షాలు దంచికొట్టాయి. దీంతో వరద ఉద్ధృతికి వాగులు, వంకలు పొంగిపొర్లాయి. హవేలిఘనపూర్ మండలం రాజపేటతండాలోని వాగులో 10 మంది స్థానికులు చిక్కుకుపోయారు. అధికారుల సూచనతో లెఫ్టినెంట్ కల్నల్ నిఖిల్ ఆధ్వర్యంలో ఆర్మీ బృందం రంగంలోకి దిగింది. 30 మంది జవానులు రాజాపేటకు చేరుకొని సహాయ చర్యలు చేపట్టారు. పాపన్నపేట మండలం ఎల్లాపూర్ వంతెన వద్ద మంజీరా నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. నది ప్రవాహదాటికి వంతెన పైకి వరద నీరు చేరింది. వరద కారణంగా మంబోజిపల్లి నుంచి ఎల్లాపూర్ వైపు అధికారులు రాకపోకలు నిలిపివేశారు. కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం ఆర్గొండలో అత్యధికంగా 43.1 సెం.మీ వర్షం కురిసింది. నిర్మల్ జిల్లా అక్కాపూర్‌లో 32.3 సెం.మీ, మెదక్ జిల్లా సర్దానలో 30.2 సెం.మీ, కామారెడ్డి పట్టణంలో 28.9 సెం.మీ, కామారెడ్డి జిల్లా భిక్నూర్‌లో 27.9 సెం.మీ, నిర్మల్ జిల్లా వడ్యాల్‌లో 27.9 సెం.మీ, కామారెడ్డి జిల్లా తాడ్వాయిలో 27.5 సెం.మీ, మెదక్‌జిల్లా నాగాపూర్ గ్రామంలో 26.6 సెం.మీ, కామారెడ్డి జిల్లా పాత రాజంపేటలో 24.6 సెం.మీ, లింగంపేటలో 22.5 సెం.మీ, దోమకొండలో 20.2 సెం.మీ, నిర్మల్ జిల్లా విశ్వనాథ్‌పేట్‌లో 24.1 సెం.మీ, ముజిగిలో 23.1 సెం.మీ, మెదక్ జిల్లా చేగుంటలో 20.2 సెం.మీల వర్షం పాతం నమోదైంది.

## భారీ వర్షాలపై ప్రభుత్వం

# అప్రమత్తం

గండి పడే ప్రమాదం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర పాలక, పురపాలక, గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి నిల్వ నీటిని తొలగించడంతో పాటు- ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ సిబ్బంది ఆసుపత్రుల్లో సరిపడా మందులు అందుబాటు-లో ఉంచుకోవడంతో పాటు- అవసరమైన చోట వైద్య శిబిరాలు ఏర్పాటు- చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వర్షాలు ఎక్కువగా కురుస్తున్న కామారెడ్డి, మెదక్ జిల్లాల కలెక్టర్లను అలర్ట్ చేసిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్రెడ్డి. వెంటనే అక్కడ అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని, ఎలాంటి విపత్కర పరిస్థితులు వచ్చినా ఎదుర్కునేందుకు అన్ని విభాగాల అధికారులు సిద్ధంగా ఉండాలని, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాల సాయం తీసుకోవాలని సీఎస్‌కు ఆదేశాలు.

### భారీ వర్షాలతో ప్రాణనష్టం జరక్కుండా చర్యలు
### అధికారులతో మంత్రుల వీడియో కాన్ఫరెన్స్

నష్టం కలగకుండా తగు చర్యలు చేపడుతున్నట్టు- రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిల్ల శ్రీధర్ బాబులు స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ వర్షాల పై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తగు ఆదేశాలను జారీ చేస్తున్నారని వారు తెలిపారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పరిస్థితులను సమీక్షించారు. ఈ -టె-లికాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గత రాత్రి నుండి భారీ వర్షాలు కురుస్తున్నందున మెదక్, కామారెడ్డి, నిర్మల్, సిరిసిల్ల జిల్లాలకు అదనంగా ఎన్డిఆర్ఎఫ్ బృందాలను పంపాలని ఆదేశించారు. అదేవిధంగా సహాయ పునరావాస చర్యలను చేపట్టేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలని, ఇప్పటికే జిల్లా కలెక్టర్ల వద్ద విపత్తుల నిర్వహణకు సంబంధించిన నిధులు అందుబాటులో ఉన్నాయని, అవసరమైతే మరిన్ని నిధులను కేటాయించడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. మెదక్ జిల్లాలో పోచారం ప్రాజెక్టు డ్యాం పై నుండి నీరు ప్రవహిస్తుందని, ఈ విషయంలో నదికి సమాంతరంగా ఉన్న కాలువకు గండి కొట్టి నీటిని విడుదల చేసి తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. ఏవైతే ప్రాజెక్టులు చెరువులు పొంగి ప్రవహిస్తున్నాయో ఆయా పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్లు, ఇతర సీనియర్ ఇంజనీర్లు సంబంధిత ప్రాజెక్టుల నీటి వనరుల చెంతనే ఉండి పరిస్థితులను సమీక్షించాలని మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్ నుండి ఏవిధమైన సహకారం కావాలంటే, అందిస్తామని జిల్లా కలెక్టర్లకు తెలిపారు. ఏదైనా ప్రాజెక్టు, చెరువులు మత్తడి పోస్తే వెంటనే తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని , సంబంధిత శాఖల సీనియర్ ఇంజనీర్లు, జిల్లా ఉన్నతాధికారులు ఆయా ప్రాజెక్టుల స్థలాలలో ఉండి పరిస్థితులను పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం కలవకుండా చర్యలు చేపట్టాలని, ముంపుకు గురైన బస్తీలు గ్రామాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి ఆహారం మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని. అన్నారు ముఖ్యంగా పోలీస్ శాఖ ద్వారా ఈ ఆహారం, మంచినీటిని అందించాలన్నారు అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ, భారీ వర్షాలు కురుస్తున్న జిల్లాలలో సహాయకురావాస చర్యలను పర్యవేక్షించడానికి, ఇతర సురక్షిత పనులను చేపట్టడానికి సీనియర్ ఐఏఎస్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమిస్తున్నట్టు- తెలిపారు. అదేవిధంగా, సచివాలయంలో 24గంటలు కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేసి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్టు చెప్పారు. భారీ వర్షాలు కురుస్తున్న ప్రస్తుత సమయంలో ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం కల్గకుండ ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా తమకు అండగా ఉంటుందని విశ్వాసాన్ని ప్రజల్లో కల్పించాలని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. మెదక్ కామారెడ్డి నిర్మల్ జిల్లాలకు అదనంగా ఎస్ డి ఆర్ ఎఫ్ బలగాలను పంపిస్తున్నామని, ఇప్పటికే నిర్మల్ కామారెడ్డి జిల్లాలో ఎన్టీఆర్ఎఫ్ బృందాలు కూడా సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటు-న్నాయని సీఎస్ తెలిపారు. వాతావరణ పరిస్థితులను బట్టి వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకుగాను ప్రత్యేకంగా హెలికాప్టర్లను కూడా పంపించేందుకు చర్యలు చేపట్టామని సిఎస్ వివరించారు. ఈ టెలికాన్ఫెన్స్ లో రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జ, పోలీస్ శాఖ అడిషనల్ డీజీ మహేష్ భగవత్, ఫైర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

### వరద బాధితులను ఆదుకుంటాం
### ఏరియల్ సర్వే అనంతనంరం మెదక్‌లో సమీక్షించిన సిఎం రేవంత్

వరదల్లో చిక్కుకొని మృతిచెందిన బాధిత కుటుంబాలకు, పంట నష్టపోయిన రైతులకు సహాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీనిచ్చారు. పరిహారానికి సంబంధించి పూర్తి నివేదికలను సిద్ధం చేయాలని ఫోన్‌లో చీఫ్ సెక్రటరీకి ఆదేశాలు ఇచ్చారు. వర్షాలు- వరదలపై మెదక్ ఎస్పీ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. కేంద్రం నుంచి అత్యవసరంగా నిధులు కోరేలా రిపోర్ట్ తయారు చేయాలని జిల్లా అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. వరద తగ్గగానే పంట నష్టంపై క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదిక తయారు చేయాలని ఆజ్ఞాపించారు. ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల భవనాలను గుర్తించి, వాటిల్లో ఉన్న విద్యార్థులను వేరే చోటకు మార్చాలని సూచించారు. రామాయంపేట ఎస్సీ మహిళా డిగ్రీ కళాశాలకు పక్కా భవనం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు, వరదల నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరదల్లో నష్టపోయిన వారిని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుం దని హామీనిచ్చారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క కూడా వరదలపై సమీక్షించారు. కామారెడ్డిలో జరిగింది ప్రకృతి విపత్తని, వర్షాలు తగ్గగానే పంట నష్టాన్ని అంచనా వేసి అందరినీ ఆందుకుంటామని అన్నారు. నష్టంపై సీఎంకు నివేదిక ఇస్తామని, కేంద్రం కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రెండు, మూడ్రోజుల్లో రవాణా మెరుగుపరుస్తామని మంత్రి సీతక్క తెలిపారు. కాగా, వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి బృందం పెద్దపల్లి, మెదక్ జిల్లాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. కామారెడ్డిలోనూ పర్యటించాల్సి ఉండగా.. చివరి నిమిషంలో పర్యటన రద్దు అయ్యింది.



## క్రీడా ప్రపంచానికి హైదరాబాద్

# వేదికగా మారాలి

అంతర్జాతీయ స్థాయిలో క్రీడా విధానం, క్రీడల ప్రోత్సాహం విషయంలో ప్రతిఒక్కరూ హైదరాబాద్ గురించి మాట్లాడుకోవాలనేదే తన లక్ష్యమన్నారు. క్రీడా రంగం ప్రోత్సాహానికి గానూ గతంతో పోల్చితే 16రెట్లు-బడ్జెట్ పెంచామని సీఎం వివరించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు- ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని సీఎం తెలిపారు. క్రీడా రంగం ప్రాధాన్యతను పెంచేందుకు యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు- చేశామన్నారు. హైదరాబాద్‌తో పాటు- తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున స్టేడియాలు, అధునాతనపరికరాలు అందుబాటులో ఉన్నా ఆశించిన స్థాయిలో ఫలితాలులేవని, వాటిని సమగ్రంగా సద్వినియోగం చేసుకోవడం తో పాటు క్రీడా రంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలిపేందుకు బోర్డు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సీఎం కోరారు. క్రీడా రంగం అభివృద్ధికి నిధులు, నిపుణులు, నిర్వహణ అవసరమైనందునే బోర్డులో ప్రముఖ కార్పొరేట్లు-, క్రీడాకారులు, క్రీడా నిర్వాహకులకు చోటు- కల్పించామని సీఎం తెలిపారు. ఇప్పటివరకు ఉన్న క్రీడా పోటీల విధానాన్ని మార్చుతూ గ్రామ, మండల, శాసనసభ నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహిస్తామన్నారు. శాసనసభనియోజకవర్గ స్థాయిలో విజేతలుగా నిలిచిన జట్ల మధ్య పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహించి అంతిమంగా రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించి రాష్ట్ర స్థాయి జట్లను ఎంపిక చేస్తామన్నారు.. క్రీడా సామగ్రిపై ఉన్న పన్నుల తగ్గింపునకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతామని... తమ స్థాయిలో అవసరమైన ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలోఫిజియోథెరపీ, ఇతర క్రీడా సంబంధిత కోర్సులు ప్రవేశపెడతామని బోర్డు సభ్యులకు తెలియజేశారు. స్టేడియాలు పెద్ద సంఖ్యలో ఉన్నా తగిన సంఖ్యలో కోచ్‌లు లేరని, ఉన్న కోచ్‌లకుఅంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకుతగినట్లు శిక్షణ ఇప్పించాల్సి ఉందన్నారు. రానున్న మూడేళ్లలో మనం సాధించాల్సిన లక్ష్యాలపై బోర్డు తగిన కార్యాచరణ రూపొందించాలని సీఎం సూచించారు.

ఇండియా క్రికెట్ టీమ్ మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ మాట్లాడుతూ తొలుత క్రీడా సంస్కృతిని పెంపొందించాలని... ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలోపాల్గొనేలా చూస్తే ఫలితాలు వాటంతటవే వస్తాయని అభిప్రాయపడ్డారు. హర్యానాలో కుస్తీతో ప్రతిక్రీడకుపల్లెల్లో చోటు ఉందని ఆయన గుర్తు చేశారు. ప్రముఖ షూటర్ అభినవ్ భింద్రా మాట్లాడుతూ ప్రతిపాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు, వ్యాయామ సంచాలకుడు ఉండేలా చూడాలన్నారు. ఆధాని ఫౌండేషన్ శతాధానీ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని... వ్యాయామ అక్షరాస్యత పై అవగాహన పెంపొందించాల్సి ఉందన్నారు.

బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి క్రీడా పోటీలు దశలవారీగా ఉండాలని.. అప్పుడు మెరుగైన క్రీడాకారుల ఎంపిక సాధ్యమవుతుందన్నారు. హబ్ కో ఛైర్‌పర్సన్ ఉపాసన కొణిదెల మాట్లాడుతూ ఫిజియోథెరపిస్టు కోర్సులను క్రీడా యూనివర్సిటీలోప్రారంభించాలని కోరారు. అలాగే స్పోర్ట్స్ సామగ్రిపై పన్నుల భారం భారీగా ఉందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు.

హబ్ ఛైర్‌పర్సన్ డాక్టర్ సంజీవ్ గోయెంకా మాట్లాడుతూ ప్రపంచ ప్రముఖ కంపెనీల సీఈవోలు ఈ ప్రాంతం నుంచే ఉన్నందున వారి సేవలను క్రీడాభివృద్ధికి వినియోగించుకోవాలన్నారు. విశ్వ సముద్రఫౌండేషన్ చింతా శశిధర్ మాట్లాడుతూ క్రీడల్లో రాణించే వారికి అవసరమైనసామగ్రిని పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచితే మరింత మెరుగైన ఫలితాలువస్తాయన్నారు. క్రీడా నిర్వాహకులు బియ్యాల పాపారావు మాట్లాడుతూ ఐఐటీ- ప్రొఫెసర్లు మాదిరి స్పోర్ట్స్ యూనివర్సిటీలో కోచ్‌లు ఉండాలన్నారు. ఫుట్ బాల్ టీ-మ్ మాజీ కెప్టెన్ బైచుంగ్ భాటియా మాట్లాడుతూ గ్రామ స్థాయిలో స్టేడియాలు, క్రీడా సామగ్రి అందుబాటు-లో ఉండే క్రీడాకారులు వెలుగులోకి వస్తారని తెలిపారు. ఇంగ్లాండ్‌లో ప్రతిఆటకు లీగ్స్ ఉంటాయని...అలాగే మన దగ్గర ప్రతిఆటకు లీగ్స్ ఉండాలన్నారు. ప్రముఖ క్రీడాకారుడు రవికాంత్ రెడ్డి మాట్లాడుతూ మనకు ఉన్న స్టేడియాలనుమెరుగ్గావినియోగించుకోవాలని, వాటి నిర్వహణసక్రమంగాచేయాలన్నారు.

## విద్యాసంస్థలకు సెలవులు ప్రకటన

హైదరాబాద్,ఆగస్టు 28:
రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో 13 జిల్లాల్లో పాఠశాలలకు విద్యాశాఖ సెలవులు ప్రకటించింది. నల్లగొండ, యాదాద్రి భువనగిరి, కరీంనగర్, సిద్దిపేట, జగిత్యాల, సిరిసిల్ల,కామారెడ్డి, మెదక్, నిర్మల్, ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు- విద్యాసంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయకు రాకూడదని అధికారులు సూచించారు. వర్ష ప్రభావం కారణంగా కామారెడ్డి జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు ఆగస్టు 29, 30 వరకు సెలవులు ప్రకటించినట్లు- ప్రభుత్వం తెలిపింది. భారీ వర్షాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సెలవులను మరో రెండు రోజులు పొడిగించింది. అందువల్ల పాఠశాలలు, కళాశాలలు బంద్ కానున్నాయి.సిద్దిపేట జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల ప్రభావంతో కామారెడ్డి, మెదక్ జిల్లాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.

## వర్ష నష్టాలపై ప్రాథమిక

# అంచనా వేయండి

జరిగిన నష్టాలపై వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో గురువారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, వికాస్ రాజ్, సబ్యసాచి ఘోష్, ముఖ్య కార్యదర్శులు రాహుల్ బొజ్జ, రఘునందన్ రావు, శ్రీధర్ , పోలీస్ శాఖ ఉప మరియు అడిషనల్ డీజీ మహేష్ భగవత్ తదితర ఉన్నతాధికారులు ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రధానంగా నిర్మల్, కామారెడ్డి, మెదక్, సిరిసిల్ల జిల్లాలు అధికంగా నష్టాన్ని చవి చూశాయని, వీటితో పాటు- ఇతర జిల్లాల్లో కూడా గణనీయమైన నష్టం వాటిల్లిందని అన్నారు. ఈ నష్టాలకు సంబంధించి ప్రాథమిక నివేదికను వెంటనే సమర్పించాలన్నారు. ఈ ప్రాథమిక నివేదికలతో పాటు- జరిగిన నష్టాలను తెలియచేసే ఫోటోలు,వీడియో క్లిప్పింగులు, పత్రిక క్లిప్పింగులు కూడా జతపర్చాలని సి.ఎస్ పేర్కొన్నారు. వివిధ శాఖల కార్యదర్శులు, సంబంధిత జిల్లా కలెక్టర్లు నష్టాలపై పంపిన ఈ ప్రాథమిక నివేదికలను సంకలనం చేయాలని విపత్తుల నిర్వహణ శాఖ కు తెలిపారు. ఇప్పటికే పలు జిల్లాల్లో భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, చెరువులు, విద్యుత్ లైన్లను యుద్ధ ప్రాతిపదికన పునరుద్దరించాలని రామకృష్ణారావు ఆదేశించారు. వర్షాలు మరికొన్ని రోజులు వచ్చే అవకాశం ఉన్నందున మరింత అప్రమత్తతతో ఉండాలని స్పష్టం చేశారు. దురదృష్టవశాత్తు మరణించిన వారి కుటు-ంబాలకు నిబంధనలను అనుసరించి ఎక్స్ గ్రేషియా ను అందచేయాలని అన్నారు.
గౌరవ ముఖ్యమంత్రివర్యులు పూర్తి స్థాయిలో సమీక్షించనున్నందున సంబంధిత శాఖలన్ని వివరాలతో, తీసుకున్న చర్యల నివేదికలతో సిద్ధంగా ఉండాలని కోరారు.


## భారీ వర్షాలతో
# పలుచోట్ల రోడ్లకు గండ్లు

నిర్మల్ జిల్లాల్లో పరిస్థితులపై సమీక్షించిన మంత్రి, కాజ్ వే లు, కల్వర్టులు, బ్రిడ్జిలు, కోతకు గురైన రోడ్ల వివరాలు అధికారులను అడిగితెలుసుకున్నారు. కామారెడ్డి, నిర్మల్ వద్ద వరద ప్రవాహానికి కఐ 44 పై రాకపోకలకు ఏర్పడిన అంతరాయం, ట్రాఫిక్ క్లియరెన్స్ పై మంత్రి ఆరా తీసి..
నేషనల్, స్టేట్ హైవేల స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు ఈ సీజన్ లో అధిక వర్షాల వల్ల పాడైన రోడ్లు, కల్వర్టుల, ముఖ్యంగా ఇంకా రెడ్ అలెర్ట్ ఉన్న జిల్లాల రోడ్ల వివరాలు అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రోడ్లు తెగిన చోట, కల్వర్టులు పొంగిపొర్లుతున్న చోట, వాగులు ఉదృతంగా ప్రవహించే మైనర్ బ్రిడ్జిల వద్ద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు- చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రజా రవాణాకు ఇబ్బంది లేకుండా చూడాలని, తెగిన రోడ్లు, కల్వర్టుల వద్ద వర్షాలు తగ్గుముఖం పట్టగానే తాత్కాలిక మరమ్మతులు చేపడతామన్నారు. ప్రత్యామ్నాయ మార్గాల్లో ట్రాఫిక్ మళ్లింపు చేయాలని అధికారులకు సూచించారు. ప్రాణ నష్టం జరగకుండా పోలీస్, ఎలక్ట్రిసిటీ-, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, రెవెన్యూ శాఖలతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. డైన రోడ్లు, వంతెనలకు సంబంధించి శాశ్వత నిర్మాణాలకు ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఆర్ అండ్ బి హెడ్ ఆఫీస్ లో కంట్రోల్ సెంటర్ కు వస్తున్న ఫిర్యాదులు, సమాచార వివరాలపై మంత్రి ఆరా తీయగా.. స్టేట్ రోడ్స్ సి.ఈ ఆధ్వర్యంలో షిఫ్టుకు నలుగురు చొప్పున 24 గంటలు మానిటరింగ్ చేస్తున్నట్లు- చెప్పారు. మంత్రి గత రివ్యూలో చెప్పిన ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 37 ఆర్ అండ్ బి డివిజన్ల నుండి వివరాలు సేకరణ చేస్తున్నామని, 24 గంటలు అలెర్ట్ గా ఉంటు-న్నామని స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ మంత్రికి తెలిపారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వచ్చిన వరద ప్రవాహాలకు రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు ఆర్ అండ్ బి పరిధిలోని 37డివిజన్లలో 794 చోట్ల సమస్యాత్మక రోడ్లు గుర్తించామని,అందులో 1039 కి.మీ రోడ్డు దెబ్బతిందని, 31 చోట్ల రోడ్డు తెగిపోతే వెంటనే 10 చోట్ల తాత్కాలిక పునరుద్ధరణ చేశామని ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ (ఆర్ అండ్ బి) మంత్రికి వివరించారు. 356 చోట్లలో కాజ్ వే లు,కల్వర్టులు వరద ప్రవాహం ఉంటే అందులో 289 దారి మళ్లింపు చేసినట్లు- పేర్కొన్నారు. రాకపోకలకు ఇబ్బంది ఉన్న 305 ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన 236చోట్ల క్లియర్ చేశామని,మిగతా చోట్ల వేగంగా క్లియర్ చేస్తున్నామని అన్నారు. మొత్తంగా 206 చోట్ల సిడి వర్క్స్ దెబ్బతిన్నాయని, రోడ్లు, కాజ్ వే,మైనర్ బ్రిడ్జి లు, కల్వర్టులు తాత్కాలికంగా, శాశ్వతంగా పునరుద్ధరించాలని ప్రాథమికంగా గుర్తించినట్లు- పేర్కొన్నారు. తాత్కాలిక పునరుద్ధరణకు 53.76 కోట్లు- వరకు ఖర్చు అవుతుందని, శాశ్వత పునరుద్ధరణ కోసం 1157.46 కోట్లు- అవసరమవుతాయని అంచనా వేసినట్లు- పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఆర్ అండ్ బి అధికారులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన చర్యలు, క్షేత్ర స్థాయిలో చూపిన పని తీరును అభినందించిన మంత్రి, అలసత్వం వహించకుండా.. అదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు.?? రాష్ట్ర స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఆర్ అండ్ బి ఇంజనీర్లు అధిక వర్షాలు ఉన్న ప్రాంతాల్లో ఫీల్డ్ విజిట్ చేస్తూ..పరిస్థితులు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని, ఏ రోజుకు ఆరోజు వివరాలు ఉదయం, సాయంత్రం తనకు రిపోర్ట్ చేయాలని మంత్రి స్పష్టం చేశారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా వినాయకచవితి

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రేవంత్ దంపతులు

హైదరాబాద్,ఆగస్టు 28: వినాయక చవితి పర్వదినం రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. వర్షాల కారణంగా మంటపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అయినా ప్రజలు ఉత్సాహంగా పూజల్లో పాల్గొన్నారు. ఎక్కడ చూసినా సందడి కనిపించింది. ఈ సందర్భంగా... జూబ్లీహిల్స్ నివాసంలో కుటుంబ సమేతంగా గణపతి పూజ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు.
వినాయక చవితి సందర్భంగా సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు పూజలు నిర్వహించారు.. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ, విఘ్నేశ్వరునీ ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు పాడి పంటలతో సుభిక్షంగా ఉండేలా చూడాలని ప్రార్ధించనన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అందరూ మట్టి గణపతులను పూజించాలని సూచించారు. క్ష తో తరుచేసిన విగ్రహాల వలన చెరువులు, జల వనరులు కలుషితం అవుతాయని, వాటిని కాపాడేందుకు మట్టి వినాయకులను నిమజ్జనం చేయాలి అని ఆయన సూచించారు. పది రోజుల పాటు- జరిగే ఈ ఉత్సవాలలో అందరు భక్తి శ్రద్ధలతో పాల్గొని ఘణంగా జరుపుకోవలని ఆయన కోరారు.



# ఎన్టిపిసి టౌన్ షిప్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు





## పూజలో పాల్గొన్న ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

జ్యోతి నగర్ టౌన్షిప్ లోని మెయిన్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ఎన్ టి పి సి పూజా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వినాయక చవితి వేడుకలు ప్రారంభమయ్యాయి. ఉదయమే భక్తుల కోలాహలం మధ్య వినాయక విగ్రహ ప్రతిష్టాపన జరిగింది. అనంతరం పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి రామగుండం ఎన్ టి పి సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత దంపతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఎన్టిపిసి జనరల్ మేనేజర్లు ఉద్యోగుల కుటుంబాలు పెద్ద ఎత్తున హాజరయ్యాయి. ప్రతి ఏటా ఎన్టిపిసి టౌన్షిప్ లో ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమానికి గుర్తింపు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి రాజేశ్వర్ సంధినేని గోపాలరావు సమ్మిరెడ్డి ఆరెల్లి సత్యనారాయణ గౌడ్ కవితా రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# టెర్మినల్ బెనిఫిట్స్ కోసం దరఖాస్తు చేసుకోండి

### – అధికార ప్రతినిధి బి సుదర్శన్

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 28 అక్షరం న్యూస్:**

సింగరేణి రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో వివిధ గనులు, విభాగాల్లో విధులు నిర్వహించి మెడికల్ ఇన్వాలిడేషన్, డిస్మిస్, పదవి విరమణ, మృతి చెందిన దిగువ తెలుపబడిన ఎన్సిడబ్ల్యూఏ ఉద్యోగులు/ వారి కుటుంబ సభ్యులు ఇంతవరకు తమ టెర్మినల్ బెనిఫిట్స్ (సీఎం పిఎఫ్, గ్రాడ్యుటి మొదలగు ప్రయోజనాల) కోసం దరఖాస్తు చేసుకోలేదని రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా అధికార ప్రతినిధి బి.సుదర్శనం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

అడ్రియాల లాంగ్ వాల్ గనికి చెందిన బానోత్ రమేష్, జనరల్ అసిస్టెంట్, మెరుగు రమేష్, బదిలీ వర్కర్, సల్లూరి స్వామి, బదిలీ వర్కర్, బోగినె రాయమల్లు, జనరల్ అసిస్టెంట్, ఎం.డి. సమీర్, జెఎంఇటి, శనిగారం వెంకటేష్ బదిలీ వర్కర్, మూకం సతీష్, బదిలీ వర్కర్, ఏలుపుల కుమారస్వామి, బదిలీ వర్కర్, కంది సంపత్ రెడ్డి, జనరల్ అసిస్టెంట్, టేకుమల్ల మహేందర్ జనరల్ అసిస్టెంట్, టీ.శివకుమార్ జనరల్ అసిస్టెంట్, పాక వేణుగోపాల్ జనరల్ అసిస్టెంట్, కన్నూరి కృష్ణ జనరల్ అసిస్టెంట్, పెద్దపెల్లి విష్ణువర్ధన్, బదిలీ వర్కర్, బోయిన నాగ మల్లేష్ జనరల్ అసిస్టెంట్, బూడిది సతీష్, జనరల్ అసిస్టెంట్, వైదియాల శివకుమార్ బదిలీ వర్కర్, దుర్గం రాకేష్ బదిలీ వర్కర్, తాటికొండ అశోక్ బాబు జనరల్ అసిస్టెంట్, గొబ్బిళ్ళ పట్ రత్న కుమార్, ఫిట్టర్, అపరాధి ప్రశాంత్ కుమార్ జే యం ఈ టి, నైతం చంద్రయ్య జనరల్ అసిస్టెంట్, ముత్యం వెంకటేష్ బదిలీ వర్కర్, సిహెచ్.యుఆర్. నాగేశ్వర కుమార్, షార్ట్ ఫైర్ కం సర్దార్, రొడ్డ కిష్టయ్య జనరల్ అసిస్టెంట్, కె.శరత్ ప్రభు రాజు, ఎలక్ట్రిషన్, మొగులూరి పవన్ బదిలీ వర్కర్, ఎట్టి శ్రీరాములు, జనరల్ అసిస్టెంట్, దసరం శ్రీను జనరల్ అసిస్టెంట్, నరమళ్ళ సదానందం జనరల్ అసిస్టెంట్, జంజర్ల లక్ష్మణ్ బదిలీ వర్కర్, సుంచు శ్రీనివాస్ జనరల్ అసిస్టెంట్, పూనెం ప్రమోద్ జనరల్ అసిస్టెంట్, చొప్పరి సదానందం జనరల్ అసిస్టెంట్, పిట్ట శ్రీనివాస్ జనరల్ అసిస్టెంట్, ఇరుకొండ శ్రీధర్ బదిలీ వర్కర్, నంధ్య అవినాష్ షాట్ ఫైర్, మోతే భూమయ్య జనరల్ అసిస్టెంట్, సామల భరత్ జనరల్ అసిస్టెంట్, గండు శోభన్ బాబు ఓవర్ మెన్, బక్క రాకేష్ ఫిట్టర్, సిహెచ్. శ్రావణ్ కుమార్ అసిస్టెంట్ ఫోర్ మెన్, ఎల్లబోయిన శ్రీనివాస్ సపోర్ట్ మెన్, దొమ్మటి శ్రీనివాస్ జనరల్ అసిస్టెంట్, ఎర్ర శేషాద్రి బట్ బదిలీ వర్కర్, ఎస్. నరసింహమూర్తి జనరల్ అసిస్టెంట్, జిడికె –10వ గని నుండి నుకిలి రాజయ్య జనరల్ అసిస్టెంట్, సుంకరి రాజయ్య జనరల్ అసిస్టెంట్, డంక రాకేష్ జనరల్ అసిస్టెంట్, ఓసిపి–1 ఉపరితల గని నుండి గుడిసెల ప్రేమ్ సాగర్ జనరల్ అసిస్టెంట్, డోలి బలరాం జనరల్ అసిస్టెంట్, దుర్గం రమేష్ జనరల్ అసిస్టెంట్, సివిల్ విభాగం నుండి కూసూరి సుధాకర్ గౌడ్ సూపర్వైజర్, సెక్యూరిటీ విభాగం నుండి ఎన్. నరేష్ కుమార్ సెక్యూరిటీ గార్డ్, ధనరాజ్ లోద్ సీనియర్ సెక్యూరిటీ గార్డ్ లు ఉన్నారని వీరందరూ తమ టెర్మినల్ బెనిఫిట్స్ (సీఎంపిఎఫ్, గ్రాడ్యుటి మొదలగు ప్రయోజనాలు) కోసం వారి గనుల సంక్షేమ అధికారులను సెప్టెంబర్ 15వ తారీకు లోపు సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కంపెనీ నియమ నిబంధనల ప్రకారం వారికి రావలసిన ప్రయోజనాలను పొందాలని కోరారు.

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి.

**–కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్**
**– అధికారులు తక్షణమే వరద ప్రభావిత ప్రాంతాలపై దృష్టి సారించాలి.**
**– అధికారులతో నేరుగా ఫోన్ లో సంభాషించిన ప్రణవ్.**
**– కాలనీల్లో వరద పరిస్థితి,వర్షాలపై ఆరా**
**– అవసరమైతే తప్ప బయటికి ఎవరు వెళ్లకూడదు.**
**– వినాయక మండపాల వద్ద జాగ్రత్తగా ఉండండి.**



**కరీంనగర్/హుజురాబాద్/ఆగస్ట్ 28/అక్షరం న్యూస్:**

హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,వరద ప్రభావిత ప్రాంతాలపై అధికారులు దృష్టిసారించాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఈ మేరకు గురువారం ఉదయం 2 పట్టణాల కమిషనర్లు,వివిధ మండలాల అధికారులతో ఫోన్ లో సంభాషించారు.వీలైనంత వరకు వరద నీరు నిలవకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు.మరోవైపు వినాయక మండపాల వద్ద నిర్వాహకులు జాగ్రత్తగా వ్యవహరించాలని,కరెంట్ స్తంభాలు ఇతరత్ర సరి చూసుకోవాలనీ,రైతులు కరెంట్ పెట్టే సమయంలో చూసుకోవాలని కోరారు.వాతావరణ అధికారుల సూచన మేరకు మరో మూడు రోజులు భారీ వర్షాల నేపథ్యంలో అవసరమైతే తప్ప ఇంట్లో నుండి బయటికి ఎవరు రాకూడదని కోరారు.లోతట్టు ప్రాంతాల్లో కాంగ్రెస్ శ్రేణులు కూడా తగిన సహాయక చర్యల్లో పాలుపంచుకోవాలని కోరారు.

# కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

## రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రజలకు , వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన సిపి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయం లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా గారు అధికారులతో కలిసి పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకొన్నారు.

సందర్భంగా సీపీ మాట్లాడుతూ... ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని, అందరు తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని, కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ముఖ్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలలో ఉన్న సోదరభావం, ఐక్యత ఎంతో సంతోషాన్ని కలిస్తుందని, పోలీసు శాఖ సూచించిన మేరకు ఆయా మండపాల వద్ద నిర్వాహకులు, యువత పోలీస్ వారి సూచనల ప్రకారం జాగ్రత్తలు తీసుకుంటున్నారని, ఇదేరీతిలో ఈరోజు నుండి నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు పోలీస్ వారికి సహకరించాలని ఎటువంటి ఆటంకాలు లేకుండా నవరాత్రులు, నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని ప్రజలకు సీపీ తెలిపారు.పూజా కార్యక్రమంలో గోదావరిఖని ఎసిపి ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, ఆర్ ఐ దామోదర్, శ్రీనివాస్, శేఖర్,మల్లేశం, సిసి హరీష్, ఆర్ఎస్ఐ లు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## మృతుడి కుటుంబానికి సగర సంఘం జిల్లా కమిటీ పరామర్శ



**కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 28/అక్షర న్యూస్:**

జమ్మికుంట పట్టణానికి చెందిన చిదురాల శంకరయ్య ఇటీవల మృతి చెందాడు. కాగా విషయం తెలుసుకున్న కరీంనగర్ జిల్లా సగర సంఘం జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాసు సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట.రాజు సగర, జిల్లా కోశాధికారి కాటిపెల్లి కుమారస్వామి సగర, తదితర నాయకులు గురువారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఆయన మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట సగర సంఘం నాయకులు కుర్మిండ్ల అశోక్‌కుమార్, చిదురాల రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల పరిశీలన

**భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.**
**మున్సిపాలిటీ సిబ్బంది మీకు అందుబాటులో ఉంటుంది.**
**–మున్సిపాలిటీ కమిషనర్ మహ్మద్ అయ్యాజ్**





**కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 28/అక్షరం న్యూస్:**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని లోతట్టు ప్రాంతాలు హౌసింగ్ బోర్డు కాలనీ, అంబేద్కర్ కాలనీ, హరితనగర్, కృష్ణ కాలనీ ఆబాదీ జమ్మికుంట ప్రాంతాలలో మేనేజర్ జి రాజిరెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీధర్, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్లు మహేష్, సదానందం, ఈ ఈ శ్రీకాంత్ లు పలు వార్డులలో తిరిగి లోతట్టు ప్రాంతాలను పరిశీలించారని, గురువారం ఉదయం నుండి తహసీల్దార్ వెంకట్ రెడ్డి, పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ లతో కలిసి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ముందు జాగ్రత్త చర్యలుగా బుధవారం రోజు రాత్రి నుండి మున్సిపల్ శానిటేషన్ అధికారుల, సిబ్బంది పని చేశారని, రాబోయే మరో రెండు రోజుకు అధిక వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ముందుగానే శిథివస్థలో ఉన్న పలు ఇండ్లను నోటీసులు ఇచ్చి కూల్చి వేశామని, మిగిలిన మరికొన్ని శిథిలావస్థలో ఉన్న ఇండ్లలోని వారు చుట్టాల ఇంటికి, సురక్షితమైన ప్రాంతాలకు తరలివెళ్ళాలని ఆయన సూచించారు. ఈ వర్షాల వల్ల అంటువ్యాధులు అధికంగా ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఫోగింగ్, బ్లీచింగ్, లైన్ మిక్స్ చేశామని, గత 15–20 రోజుల క్రితం నీరు నిల్వ ఉన్న చోట గం ఫిష్, ఆయిల్ బాల్స్ వేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ, ఇండ్లలో నీరు నిల్వ ఉన్న తొట్టిలో, కొబ్బరి బొండాలలో, టైర్లతో పాటు పలు వస్తువులలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దాని వల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ వర్ష కాలంలో కాచి చల్లార్చిన నీటిని తాగాలని ఆయన సూచించారు. కమిషనర్ వెంట మున్సిపల్ అధికారులు, మున్సిపల్ జవాన్లు, పరిశుద్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్మీ జవాన్ కు కేసముద్రం పాత్రికేయులు సన్మానం.

**మహబూబాబాద్ /కేసముద్రం/ఆగస్ట్ 28/అక్షరం న్యూస్:–**



ఆపరేషన్ సింధూర్లో పాల్గొన్న ఆర్మీ జవాన్ కు టీయూజెహెచ్143 యూనియన్ ఆధ్వర్యంలో గురువారం శాలువతో ఘనంగా సన్మానించారు. ఆ యూనియన్ మండల అధ్యక్షుడు ఏసల్ల సత్యనారాయణ మాట్లాడుతూ. కేసముద్రం మున్సిపాలిటీ కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన సుంకరబోయిన నవీన్ ఆర్మీ జవాన్ ఇటీవల జరిగిన ఆపరేషన్స్ సిందూర్లో ఆయన పాల్గొన్నాడు అని తెలిపారు. దాయాది దేశానికి ఇండియన్ ఆర్మీ చుక్కలు చూపిందన్నారు ఆపరేషన్ సింధూరతో ఉగ్రస్తావరాలను పేల్చి విజయకేతనం ఎగురవేశారని కొనియాడారు. సైనికుడి సన్మానం చేస్తే దేశానికి చేసినట్లే సెలవులపై వచ్చిన ఆర్మీ జవాన్ నవీన్ కి సన్మానం చేయడం ఆనందకరమన్నారు ఈ కార్యక్రమంలో పాత్రికేయులు గాజుల రవి,కూన శ్రీను, రవిచంద్ర,వంశీకృష్ణ,భాస్కర్, శీను, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన మాజీ ఎంపీటీసీలు

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఆగస్టు 28**

: స్టేషన్ ఘనాపూర్ఎమ్మెల్యే కడియం శ్రీహరిని హన్మకొండలోని ఆయన నివాసంలో మండలంలోని తాజా మాజీ ఎంపీటీసీలతో పాటు కాంగ్రెస్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా మండలంలో పలు అభివృద్ధి పనులపై వివరించారు కలిసిన వారిలో తాజా మాజీ ఎంపీటీసీలు రచ్చ సోమనాథ్, అల్లిబిల్లి కృష్ణ నాయకులు మేకల నరేందర్, గుగులోతు కొంరెల్లి. పేర్నె రవి. తూడి సుదర్శన్, శ్రీనివాస్, బిక్కు నాయక్ తదితరులు ఉన్నారు



# కష్టపడే తత్వం అలవర్చుకోవాలి






**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**ఉన్నత లక్ష్యం ఏర్పరచుకొని ఏకాగ్రత తో లక్ష్య సాధనకు కృషి చేయాలి**
**సోషల్ మీడియా కు పరిమితంగా చూడాలి**
**మిషన్ వాత్సల్య పీఎం కేర్స్ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు పోస్టాఫీస్ డిపాజిట్ పుస్తకాలు అందించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, ఆగస్టు 28 (అక్షరం న్యూస్)**

ఎక్కడ ఉన్న, ఏం చదివిన కష్టపడే తత్వం ఉన్నప్పుడే అనుకున్నది సాధిస్తామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మిషన్ వాత్సల్య కార్యక్రమంలో భాగంగా పీఎం కేర్స్ పథకం క్రింద పిల్లలకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, పిల్లలకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కోవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు పీఎం కేర్స్ క్రింద 10 లక్షల రూపాయల పోస్టల్ డిపాజిట్, వారి చదువు, కెరీర్ పరంగా స్థిర పడే విధంగా ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. జిల్లాలో కోవిడ్ బారిన పడి తల్లిదండ్రులను కోల్పోయిన 13 మంది పిల్లలను గుర్తించినట్లు, వారి పేర 10 లక్షల పోస్టల్ డిపాజిట్ చేసినట్లు, ఇట్టి మొత్తం వారికి 23 సంవత్సరాల వయస్సు నిండగానే డ్రా చేసుకొనుటకు అవకాశం కల్పించినట్లు అన్నారు. ఇట్టి డబ్బును వృధా చేయక ఉపాధికల్పనకు, అభివృద్ధి కి సద్వినియోగం చేసుకోవాలన్నారు. విభిన్న కుటుంబ నేపథ్యం, వివిధ స్థాయిలో ఉన్న, ఎక్కడ ఉన్న, ఏం చదివిన కష్టపడే తత్వం ఉన్నప్పుడే మంచి ఫలితం ఉంటుందని అన్నారు. కష్టం ఎప్పుడు వృధా కాదని, సులభంగా వచ్చింది ఏదైనా ఎక్కువ రోజులు నిలవదని అన్నారు. కాలం ఎంతో విలువైనదని, పోయిన కాలం ఎన్నటికీ తిరిగి రాదని అన్నారు. జీవితంలో ఇది సాధించాలన్న కష్టపడాలని అనుకున్న లక్ష్యసాధనపై దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు. జీవితంలో అప్ అండ్ డౌన్స్ సహజమని, ఒకే రోజు అన్ని మన దగ్గరకు రావని అన్నారు. తాను 3 సార్లు సివిల్స్ పరీక్షలు రాసిన ఫలితం రాలేదని, నిరుత్సాహం చెందక, ఎక్కడ పొరపాట్లు చేసాను అని దీక్షతో పొరపాట్లు సరిదిద్దుకొని ఐఏఎస్ అయ్యానని కలెక్టర్ అన్నారు. అకుంఠిత దీక్షతో కష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించానని అన్నారు. పరాజయం నుండి, నిరంతర ప్రయత్నం తో విజయం వైపు సాగాలన్నారు. సోషల్ మీడియా నియంత్రణ తో ఉపయోగించాలని, సోషల్ మీడియా తో సమయాన్ని వృధా చేసుకోవద్దని అన్నారు. సోషల్ మీడియా బదులు ఆటలు ఆడితే శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ఇంటర్ నెట్ ను మంచి విషయాలు నేర్చుకోవడానికి వాడాలన్నారు. చదువును మించింది లేదని, కష్టపడి చదివితే ఉన్నత స్థానం చేరుకోవచ్చని కలెక్టర్ అన్నారు. కాలం చాలా విలువైనదని, పోతే తిరిగి రాదని, ఇప్పుడు కాలాన్ని వృధా చేసి, తర్వాత బాధపడితే ఎటువంటి ప్రయోజనం ఉండదని అన్నారు. కాలం రీత్యా పిల్లలు ఎంతో ధనవంతులని, సోమరితనం వీడి, క్రమశిక్షణ తో కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డబ్బు నిర్వహణ, ఎక్కడ ఎలా పెట్టుబడి పెట్టాలనే అవగాహన కల్గివుండాలని, డబ్బు ను పొదుపుగా ఖర్చుపెడుతూ అభివృద్ధి చెందాలన్నారు. మంచిగా స్థిరపడి, ఉన్నత స్థానానికి చేరుకోవడమే, తల్లిదండ్రులకు మనం ఇచ్చే బహుమతి అని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా సర్టిఫికెట్లు భద్రపర్చుకొనే ఫోల్డర్, ఆర్థిక అక్షరాస్యత పై అవగాహనకు సంబంధించి పుస్తకం, పోస్టల్ డిపాజిట్ పుస్తకం లు పిల్లలకు, కలెక్టర్ అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా బాలల సంరక్షణ కమిటీ చైర్ పర్సన్ భారతి రాణి, జిల్లా బాలల పరిరక్షణ అధికారిణి విష్ణు వందన, సంక్షేమ శాఖ అధికారులు, పిల్లలు, పిల్లల సంరక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**వరద, వర్షం ప్రభావిత ప్రాంతాలలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు**
**అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెం. 1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు**
**రామకృష్ణాపురం చెరువు వరద ప్రవాహాన్ని దంసలాపురం ప్రధాన రహదారి వద్ద**
**పరిశీలించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం, ఆగస్టు 28 (అక్షరం న్యూస్)**

భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో చింతకాని మండలం రామకృష్ణాపురం చెరువు అలుగు పారి, ఉధృతితో ప్రవహిస్తున్న ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారి లోని ధంసలాపురం వద్ద గురువారం వరద ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాహనాల రాకపోకలు, ప్రజలు బ్రిడ్జ్ దాటకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మట్లాడుతూ అధికంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అధికారులు పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ పని చేయాలని అన్నారు. అధికారులు సమన్వయంతో వర్షం, వరదను అంచనా వేస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్లు 1077, వాట్సాప్ సెల్ నెంబర్ 9063211298 లను వర్షం, వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎస్.డి.ఆర్.ఎఫ్, ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో స్థానికంగా కురుస్తున్న వర్షాలకు చెరువులు అలుగులు పారే అవకాశం ఉందని, ప్రజలు స్వీయ జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

వర్షాల సమయం కాబట్టి రోడ్డు పైకి ప్రజలు అనవసరంగా రావద్దని అన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో నీటి వనరులు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఉధృతంగా ప్రవహించే వాగులు చెరువుల సమీపంలోని రోడ్లు, వంతెనలపై రాకపోకలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని, దీనికి సంబంధించి తహసీల్దార్లు, ఎంపిడిఓలు, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పరిస్థితులను సైతం తట్టుకునేలా అధికారులు సిద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, కార్పొరేటర్ మేడరపు వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

# అదనపు ఆదాయం ఉపాధి అవకాశాలు పెంచేలా మోడల్ డెమో ఫామ్




**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 28 (అక్షరం న్యూస్)**

జిల్లా లో ప్రజలకు అదనపు ఆదాయం మరియు ఉపాధి అవకాశాలు పెంచేలా మోడల్ డెమో ఫామ్ ను రూపొందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం బూర్గం పహాడ్ మండలం మొరంపల్లి బంజర గ్రామపంచాయతీ పరిధిలోని కెనాల్ పక్కన ఉన్న నీటిపారుదల శాఖ భూమిలో నూతనంగా ఏర్పాటు చేయు మోడల్ డెమో ఫామ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మోడల్ డెమో ఫామ్ ను ఏ విధంగా అభివృద్ధి చేయాలి అనే దానిపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ డెమో ఫామ్ లో కూరగాయల సాగు, మట్టితో ఇటుకల తయారీ యూనిట్, వెదురు మరియు వాక్కాయ కంచె, క్వాయిల్ యూనిట్ షెడ్ మరియు సోలార్ డ్రైవర్ ఏర్పాటు చేయడంతో పాటు మునగ చెట్లు పెంచే విధంగా ప్రణాళికలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ మోడల్ డెమో ఫామ్ ద్వారా రైతులకు మాత్రమే కాకుండా మహిళలకు కూడా ఉపాధి అవకాశాలు కలగడం, సరికొత్త వ్యవసాయ పద్ధతులు పరిచయం కావడం ద్వారా అదనపు ఆదాయ వనరులు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ బి ఎన్ ప్రసాద్, ఆర్ఐ నరసింహారావు, ఎస్సారెల్పి ఏఈ సందీప్, ఎంపీ ఓ బాలయ్య, ఏపీఓ విజయలక్ష్మి, ఏపీఎం హేమంతిని, పంచాయతీ సెక్రెటరీ భవాని, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జనోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ





**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 28 (అక్షరం న్యూస్)**

గణేష్ నవరాత్రుల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం వద్ద గోదావరి నదికి నిమజ్జనోత్సవానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ పటిష్టమైన ఏర్పాట్లను చేయడం జరుగుతుందని ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.ఈ సందర్భంగా గోదావరి నది కరకట్ట వద్ద జరుగుతున్న నిమజ్జనోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడ ఉన్న అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గోదావరి నది ఉదృతంగా ప్రవహిస్తూ ప్రమాదకరంగా మారుతున్న క్రమంలో పరిసర ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గోదావరి నదీ ప్రవాహాన్ని వీక్షించేందుకు కరకట్ట మీదకు ఎవరూ రాకూడదని సూచించారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో కరకట్ట మీద ఎవరైనా సంచరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులకు సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కరకట్ట పరిసర ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. నిమజ్జనోత్సవానికి గణేష్ ప్రతిమలను తీసుకొని వచ్చే ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు వారి సూచనలను పాటిస్తూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, భద్రాచలం సీఐ నాగరాజు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ ఖర్చుతో ఇటుకలు అందించడానికి కలెక్టర్ చర్యలు



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 28 (అక్షరం న్యూస్)**

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మరియు ఉపాధి హామీ పథకం పనులకు నాణ్యమైన ఇటుకలను తక్కువ ఖర్చుతో అందించడానికి మణుగూరు మండలం దమ్మక్కపేట సమీపంలోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బీటీపీఎస్) వద్ద ఫ్లై యాష్ వినియోగంతో నాణ్యమైన ఇటుకలు తయారీ విధానాన్ని గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఇటుకల తయారీ విధానాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. జిల్లాలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు మరియు ఉపాధి హామీ పథకం పనులలో అధిక నాణ్యత కలిగిన నిర్మాణ సామాగ్రి అందించడం ప్రధాన లక్ష్యం అని కలెక్టర్ తెలిపారు. ఫ్లై యాష్ వినియోగం ద్వారా పర్యావరణానికి మేలు జరుగుతుందని, ఉత్పత్తి తర్వాత మిగిలిన వ్యర్థ పదార్థాన్ని సమర్థవంతంగా వినియోగించి ఇటుకలని తయారుచేసి ఉపయోగించవచ్చని చెప్పారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా విస్తృతంగా ఇటుకలను తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు మరియు ఉపాధి హామీ పథకం పనుల్లో అధిక నాణ్యత కలిగిన నిర్మాణ సామాగ్రి అందించడం ముఖ్యమైనది అని, ఇసుక, సిమెంట్, ఫ్లై యాష్ మరియు మట్టి (క్లే) మిశ్రమాలతో ఇటుకలు తయారీ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ ధరలో, నాణ్యమైన ఇటుకలను అందించవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. వీటిపై విస్తృత ప్రచారం జరగడం ద్వారా జిల్లాలో పెద్ద ఎత్తున ఇటుకల తయారికి దోహదం అవుతుందని, తద్వారా లబ్ధిదారులు నేరుగా లాభపడగలరని తెలిపారు. ఆగస్టు 30న బీటీపీఎస్‌లో మూడు మిషన్ల ద్వారా వివిధ మిశ్రమాలతో నాణ్యమైన ఇటుకలను తయారుచేసే విధానంపై శిక్షణ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించడుతుంది అని, ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, ఔత్సాహికులు పెద్ద ఎత్తున పాల్గొని శిక్షణ పొందవచ్చని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీటీపీఎస్ చీఫ్ ఇంజనీర్‌లు, సూపరింటెండెంట్ ఇంజనీర్లు, పంచాయతీరాజ్ అధికారులు, ఉపాధి హామీ పథకం అధికారులు, గృహ నిర్మాణ విభాగ ఇంజనీర్లు, తాసిల్దార్, ఎంపీడీవో, ఏపీవో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి గురువారం పరిశీలించారు.రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏరియల్ మార్గం ద్వారా పెద్దపల్లి జిల్లా లోని గోలి వాడ పంప్ హౌస్ వద్ద ఉన్న హెలిపాడ్ వద్దకు హెలికాప్టర్ ద్వారా చేరుకున్న లిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు.అనంతరం అంతర్గాం లోని శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు ను సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి, టి పి సి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పరిశీలించారు.లి ప్రాజెక్టుకు వస్తున్న వరద, ప్రస్తుతం ఉన్న నీటి నిలువ, దిగువకు వదులుతున్న వరద౼దలగు వివరాలను ముఖ్యమంత్రి తెలుసుకున్నారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వహణ పకడ్బందిగా ఉండాలని, వరద ముగిసే సమయానికి ప్రాజెక్టు నీటి నిల్వ పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు చేపట్టాలని సీఎం సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.వరద పెరిగే నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు.గోదావరి నీటిని తెలంగాణ రాష్ట్ర ప్రజలు సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా జంక్షన్ లాగా ఎల్లంపల్లి ప్రాజెక్టును ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిందని సీఎం తెలిపారు. నిపుణులు, ఇంజనీర్ల సూచనలు, సలహాలు తీసుకొని కాళేశ్వరం ప్రాజెక్టు లోని మేడిగడ్డ , అన్నారం, సుందిల్ల ప్రాజెక్టు పునరుద్దరణ, మరమ్మత్తు అవకాశాలు పరిశీలించి చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట ఇరిగేషన్ సి.ఈ. సుధాకర్ రెడ్డి, ఎస్.ఈ. శ్రీనివాస్ గుప్తా, అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు, ఆర్డీవో గంగయ్య, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినాయక చవితి వేడుకలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఈ రోజు రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ వారి సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గణపతి నవరాత్రుల శుభ సందర్భంలో విఘ్నేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గణపతి నవరాత్రులలో భాగంగా నిర్వహించిన ఈ పూజల్లో ఎమ్మెల్యే దంపతులు సంప్రదాయబద్ధంగా పాల్గొని, ప్రజల అశీస్సులతో రాష్ట్రం అభివృద్ధి చెందాలని, రామగుండం నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి ఇంటా ఆనందం నెలకొనాలని గణనాయకుడిని ప్రార్థించారు.ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు కూడా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

## మల్కాపూర్ శివారులో నీట మునిగిన పంట పొలాలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్టిపిసి సమీపంలోని మల్కాపూర్ గ్రామంలో పంట పొలాలు గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరదలకు నీట మునిగిపోయాయి. గురువారం రామగుండం తహసిల్దార్ద శ్రీపాద ఈశ్వర్ ఈ ప్రాంతాన్ని సందర్శించారు.లోతట్టు ప్రాంతాలను పరిశీలించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పిన రామగుండం తహశీల్దార్ శ్రీపాద ఈశ్వర్మల్కాపూర్ శివారులో ఉన్న రావుస్ స్కూల్ లోకి వరద నీరు వచ్చే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్తగా యాజమాన్యం తో మాట్లాడి విద్యార్థులను ఇండ్లకు తరలించారు

## రామగుండం నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్‌గా మారుతి ప్రసాద్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 28 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
రామగుండం నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ గా ఎ . మారుతి ప్రసాద్ గురువారం భాద్యతలు స్వీకరించారు. గతంలో జగిత్యాల , మంచిర్యాల , ఆదిలాబాద్ , హుజూర్ నగర్ తదితర మునిసిపాలిటీలలో కమిషనర్ గా పని చేసి గ్రేడ్ -1 మునిసిపల్ కమిషనర్ గా కొనసాగుతూ పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న ఆయనను ప్రభుత్వం జి. ఓ .ఆర్ టి నెం 409 తేదీ : 20.08.2025 ద్వారా రామగుండం నగరపాలక సంస్థకు బదిలీ చేసింది. రామగుండం నగర పాలక సంస్థ సెక్రెటరీ గా ఎం . ఉమా మహేశ్వర్ రావు , అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ గా పి. వెంకటేశ్వర్లు కూడా ఇటీవల భాద్యతలు స్వీకరించారు.

## రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో జనావాసాల మధ్య పందులు పెంచకూడదని చెప్పిన జాయింట్ కలెక్టర్



**జ్యోతి నగర్ ఎన్ టి పి సి ఆగస్టు 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా పందులను ఊరికి దూరంగా తరలించాలని పందుల పెంపకందారులను అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ కోరారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పందుల పెంపకం దారులతో గురువారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ రకాల అంటు వ్యాధుల వ్యాప్తికి పందులు కారణమవుతున్న%శీ%దున జనావాసాల మధ్య వాటి పెంపకం చేపట్టరాదని అన్నారు. నగరంలో పందుల పెంపకం వదిలేస్తే జీవన భృతికి ఇబ్బందికి కలగకుండా కుటుంబంలో ఒకరికి ఏదేని ఒక రంగంలో శిక్షణ ఇచ్చి నైపుణ్యం పెంపొందించి ఉపాధి కల్పించే ప్రయత్నం చేస్తామని అన్నారు. వెంటనే పందులను జనావాసాల మధ్య నుండి తరలించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ , పశు సంవర్ధక శాఖ రామగుండం అసిస్టెంట్ డైరెక్టర్ బి. శ్రీదేవి , సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ , ప్రజారోగ్య విభాగం సీనియర్ అసిస్టెంట్ శ్రీ పాల్ , పందుల పెంపకం దారుల సంఘం ప్రతినిధులు నరేష్ , సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.కాగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం యైటి%శీ%క్లైన్ కాలనీలో పారిశుద్యంపై ఇంటింటా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు . నీలం , ఆకుపచ్చ , ఎరుపు రంగు డబ్బాల్లో ఏ రకం చెత్త వేయాలో గృహస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా వార్డు అధికారులతో పాటు ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీ కాంత్ తదితరులు , ఆర్ పి లు , స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.



## అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ రంగాన్ని కాపాడుకోవాలి




**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
విద్యుత్ ఉద్యమ అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ రంగాన్ని కాపాడుకోవాలి సీపిఎం. విద్యుత్ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన విష్ణువర్ధన్ రెడ్డి బాలస్వామి రామకృష్ణలకు గురువారం ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో సిపిఎం ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ2000 సంవత్సరం ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశ ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు విధానాలకు తలొగ్గి విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేసి ప్రజలపై విద్యుత్ చార్జీల భా రాన్ని మోపే చర్యలను వ్యతిరేకిస్తూ వామ పక్షపార్టీలు సుదీర్ఘ పోరాటం చేపట్టి చలో హైదరాబాద్కు పిలుపునిచ్చాయి. లక్షలాది మంది శాంతియుతంగా చేపట్టిన నిరసన ప్రదర్శన పై పోలీసులు పాశవీకంగా జరిపిన కాల్పుల్లో రామకృష్ణ విష్ణువర్ధన్ రెడ్డి బాలస్వామి తూటాలకు బలే నెల కోరి గారు వందలాది మంది గాయాల పాలయ్యారు పోరాటం జరిగి 25 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికే ఈ ప్రభుత్వం కూడా విద్యుత్ రంగాన్ని ప్రైవేటు పరం చేయడానికి చార్జీలు పెంచడానికి సాహసం చేయడం లేదు . కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 2020 విద్యుత్ చట్టంతో విద్యుత్ రంగాన్ని ప్రైవేటు పరం చేసే సబ్సిడీలు ఎత్తివేసే పని చేయడానికి సిద్ధంగా ఉంది. అందుకే విద్యుత్ ఉద్యమ అమరులపోరాట స్ఫూర్తితో విద్యుత్ రంగాన్ని రక్షించుకోవాలని ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం రామాచారి, గిట్ల లక్ష్మారెడ్డి ,పి సునీత, టి రవీందర్, ఏం సాంబయ్య, కే పురుషోత్తం,%% లక్ష్మయ్య, నాగర్జున, లక్ష్మణ్, లక్ష్మి, మరియు తదితరులు పాల్గొన్నారు

## మండపాల్లో ఘనంగా కొలువుదీరిన గణనాథుడు

**-భారీ సంఖ్యలో మట్టి విగ్రహాలు --ఘనంగా వినాయక చవితి వేడుకలు తొలిరోజు అంబరాన్నంటిన సంబురాలు**

**-ప్రత్యేక పూజలతో హోరెత్తుతున్న వీధులు**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 28 అక్షరం న్యూస్**
వినాయక చవితి వేడుకలు రామగిరి మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. వాడవాడలా ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో బుధవారం గణేశుడు కొలువుదీరగా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. నిర్వాహకులు ఈసారి పెద్ద సంఖ్యలో మట్టి గణపతి విగ్రహాలకే ప్రాధాన్యమివ్వగా, పలు చోట్ల వినూత్న రూపాల్లో ప్రతిమలను ప్రతిష్ఠించారు. కాలనీలు, ఆలయాల్లో అందంగా ముస్తాబు చేసిన మండపాల్లో ఏర్పాటు చేసిన గణనాథుడి విగ్రహాలు ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయి. మండపాలను తీర్చిదిద్దడంలో ఉత్సవ కమిటీలు పోటీపడ్డాయి. తొలిరోజు భక్తులు విఘ్నేశ్వరుడిని దర్శించుకుని, ఉండ్రాళ్లు, పులిహోర, పాయసం నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.





# వాస్తవ లాభాలు ప్రకటించి 35 శాతం లాభాల వాటా చెల్లించాలి



## టీబీజీకేఎస్ ఆర్జీ-3 ఉపాధ్యక్షుడు నాగేల్లి సాంబయ్య -గని మేనేజర్లకు వినతిపత్రం అందజేత

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 28 అక్షరం న్యూస్**

సింగరేణి ఉద్యోగులకు 2024 25 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన వాస్తవ లాభాలపై 35శాతం వాటా చెల్లించాలని మరియు పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో రామగుండం డివిజన్ 3 ఏరియాలోని అన్ని గనులు మరియు డిపార్ట్మెంట్లలో నల్ల బ్యాడ్జీలు ధరింపచేసి మేనేజర్లకు ఇంజనీర్లకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగేల్లి సాంబయ్య మాట్లాడుతూ సింగరేణిలో గుర్తింపు సంఘం ఏఐటియుసి మరియు ప్రభుత్వ సంఘం ఐఎన్టీయూసీ కార్మికులకు ఇచ్చిన హామీల అమలులో విఫలం చెందాయని అన్నారు. నిత్యం కార్మికుల కోసం పనిచేసే టీబీజీకేఎస్ మరొకసారి కార్మిక హక్కుల రక్షణకు కొత్త హక్కుల సాధనకు పెండింగ్ హక్కుల పరిష్కారం దిశగా దశలవారి పోరాటం చేపట్టిందని అందులో భాగంగా ఈరోజు నల్ల బ్యాడ్జీలతో వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. రేపు జనరల్ మేనేజర్లకు వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. సెప్టెంబర్ రెండవ తేదీన కొత్తగూడెంలో ధర్నా నిర్వహించి సమస్యల సాధనకు కృషి చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓసిపి టు లో వేముల రవిశంకర్, దేవ శ్రీనివాస్, పాశం శ్రీనివాస్ రెడ్డి, అడ్ర్యాల లాంగ్ వాల్ ప్రాజెక్టులో వివి గౌడ్ గొర్రె క్రాంతి కుమార్, పూసాల శేఖర్, సెక్యూరిటీ డిపార్ట్మెంట్లో ఈసంపల్లి రమేష్, దేవరకొండ తిరుపతి, పొన్నం సదానందం, జీఎం ఆఫీసులో ఎండి షరీఫ్, స్వామి, వీరితోపాటు నాయకులు దాసరి మల్లేష్, చిప్ప సురేష్, గండి శ్రీనివాస్ గౌడ్, బొడ్డు వినయ్, కొప్పుల సురేష్, గట్టు శ్రీనివాస్, వెంకటేష్, సంతోష్ కలగూర నితిన్ శివశంకర్ కొత్తపెల్లి సదానందం పలకపాటి రామయ్య హరికిరణ్, కాసర్ల తిరుపతి, పోతరాజు శ్రీనివాస్, జానీ తదితరులు పాల్గొన్నారు..



## ఏరియా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జి.ఎంతో సమావేశం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 28 ఆగస్టు/ అక్షరం న్యూస్ :**

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం నందు నిర్వహించిన స్ట్రక్చర్ కమిటీలో ఏరియాలో ఉద్యోగుల పలు సమస్యలు పరిష్కరించాలని జీఎం శాలెం రాజు మరియు ఏరియా అధికార బృందంతో ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ మరియు ఐఎన్టీయూసీ బృందం సమావేశంలో పాల్గొన్నారు. ఐఎన్టియుసి స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలు రుద్రంపూర్ సివిల్ డిపార్ట్మెంట్లో క్యాంటీన్ సౌకర్యం కల్పించాలని , జే.వి.ఆర్ ఓసి లో డీజిల్ ట్యాంకర్లు స్టోర్ కు వెళ్లే మార్గం ఏర్పాటు , పి.వి.ఎన్ కాలనీలో సీసీ కెమెరాలు , మెయిన్ డోర్లకు కొత్త లాకింగ్ సదుపాయం ఏర్పాటు , జే.వి.ఆర్ ఓసి లో డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను జీ.కే ఓసి కి పంపించాలని , నూతనంగా కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగంలో చేరే పిల్లలని ఏరియా వీ.టీ.సీ లోనే ట్రైనింగ్ ఇప్పించాలని , ఏరియా వర్క్ షాప్ లో క్యాంటీన్ , స్టేజ్ ఏర్పాటు , మ్యాన్ వే దగ్గర షెడ్ నిర్మాణం , అత్యధికంగా కోల్ డిస్పాచ్ చేసిన జె.వి.ఆర్ సిహెచ్పి ఉద్యోగులకు స్పెషల్ గిఫ్ట్ ఇవ్వాలని , ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ ఫోర్ మెన్లు , ఇతర డెసిగ్నేషన్లకు సంబంధించిన ఉద్యోగులకు యాక్టింగ్ బత్యం చెల్లించాలని , కొత్తగూడెం నుండి సత్తుపల్లి వెళ్లే ఉద్యోగులకు ప్రగతి వనం వద్ద వెహికల్ షెడ్ ఏర్పాటు చేయాలని , రుద్రంపూర్ డిస్పెన్సరీలో ఉద్యోగులకు ప్లేడే లు ఇప్పించుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగుల ఇతర సమస్యలపై జి.ఎం తో చర్చించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జి.ఎం శాలెం రాజు సానుకూలంగా స్పందించారని కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఒక ప్రకటనలో తెలిపారు.

## బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నది బీజేపీ

### జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/28 ఆగస్టు/ అక్షరం న్యూస్:**

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు విద్య,ఉద్యోగ,రాజకీయరంగంలో 42% రిజర్వేషన్లను పెంచకుండా అడ్డుకుంటున్నది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అని జైభీమ్ రావు భారత్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ఆరోపించారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్లను పెంచుతూ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించి ఐదు నెలలు అవుతున్నప్పటికీ నేటి వరకూ ఆ బిల్లును ఆమోదించకుండా కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల పెంపును అడుగడుగునా అడ్డుకుంటుందని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ బిల్లును రాష్ట్రపతికి,బీసీల ఆర్డినెన్స్ కు,గవర్నర్ కు రాష్ట్ర ప్రభుత్వం పంపిస్తే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రపతి భవన్ ను,రాజ్ భవన్ ను తమ జేబు సంస్థలా వాడుకుంటుందని,రాజ్యాంగ బద్ధమైనటువంటి రాష్ట్రపతి,గవర్నర్ లను స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకోనీయకుండా కేంద్ర ప్రభుత్వం తమ రాజకీయ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ బీసీ రిజర్వేషన్ల బిల్లుకు మోక్షం కలిగించకుండా బీజేపీ బీసీల పట్ల తన వ్యతిరేక వైఖరితో అడ్డుకుంటుందని,నాటి మండల్ కమీషన్ నుండి నేటి బీసీ బిల్లు వరకు బీజేపీ బీసీలను మోసం చేస్తూనే ఉందన్నారు. బీజేపీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించకపోతే త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీకి బీసీలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఇప్పటికైనా బీజేపీ బీసీల పట్ల తమ వైఖరి మార్చుకొని వెంటనే బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేబీపీ జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు,పగవాల సునీల్ కుమార్,పూణెం మురళి,నరేష్,అజయ్ తదితరులు పాల్గొన్నారు

## అంతర్గం మండలం ఎల్లంపల్లి ప్రాజెక్టు ను సందర్శించిన గౌరవ ఎమ్మెల్లే ఎం ఎస్ రాజ్ ఠాకూర్





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అంతర్గం మండలంలోని ఎల్లంపల్లి ప్రాజెక్టును గురువారం సందర్శించారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నీటితో నిండిపోవడంతో, 62 గేట్లు ఉండగా 40 గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు ఎమ్మెల్యే కి వివరించారు. పస్తుతం ప్రాజెక్టులో సుమారు 3.5 మీటర్ల నీటి ఎత్తు నమోదు కాగా, దాదాపు 7 లక్షల క్యూసెక్ల నీరు ఇన్ఫ్లో వస్తుండగా, 6.5 లక్షల క్యూసెక్ల నీటిని ఔట్ఫ్లో ద్వారా విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సంబంధిత ఇరిగేషన్ అధికారులతో సమావేశమై, నీటి పరిస్థితులు మారుతున్న ప్రతిసారీ ప్రజలకు, గ్రామ పంచాయతీలకు, సంబంధిత విభాగాల అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఆదేశించారు. అలాగే వరుసగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నదీ తీర ప్రాంతాల్లో నివసించే వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ విభాగల అధ్యక్షులు తదితరులు ఉన్నారు

## గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద క్రమేపీ పెరుగుతున్న గోదావరి నది నీటి ప్రవాహం

### అత్యవసరమైతే వెంటనే 100 కు ఫోన్ చేయండి : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/28 ఆగస్టు/ అక్షరం న్యూస్:**

ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమేపీ పెరుగుతూ ఉదృతంగా ప్రవహిస్తున్నది. కావున గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ ఇతర శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపడుతుందని తెలియజేశారు. అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని సూచించారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో వాగులు,వంకలు పొంగిపొర్లుతున్నాయని తెలిపారు. ఉదృతంగా ప్రవహిస్తున్న చెరువులు,వాగులు,వంకల వద్దకు వీడియోల కోసం,సెల్ఫీల కోసం వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు. వాహనదారులు ప్రయాణాలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఎవరైనా విపత్కర పరిస్థితుల్లో ఉంటే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.

## అదనపు ఆదాయం ఉపాధి అవకాశాలు పెంచేలా మోడల్ డెమో ఫామ్

### : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ బూర్గంపాడు, అక్షరం న్యూస్/ ఆగస్టు 28:**

జిల్లా లో ప్రజలకు అదనపు ఆదాయం మరియు ఉపాధి అవకాశాలు పెంచేలా మోడల్ డెమో ఫామ్ ను రూపొందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం బూర్గం పహాడ్ మండలం మొరంపల్లి బంజర గ్రామపంచాయతీ పరిధిలోని కెనాల్ పక్కన ఉన్న నీటిపారుదల శాఖ భూమిలో నూతనంగా ఏర్పాటు చేయు మోడల్ డెమో ఫామ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మోడల్ డెమో ఫామ్ ను ఏ విధంగా అభివృద్ధి చేయాలి అనే దానిపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ డెమో ఫామ్ లో కూరగాయల సాగు, మట్టితో ఇటుకల తయారీ యూనిట్, వెదురు మరియు వాక్కాయ కంచె, క్వాయిల్ యూనిట్ షెడ్ మరియు సోలార్ డ్రైవర్ ఏర్పాటు చేయడంతో పాటు మునగ చెట్లు పెంచే విధంగా ప్రణాళికలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ మోడల్ డెమో ఫామ్ ద్వారా రైతులకు మాత్రమే కాకుండా మహిళలకు కూడా ఉపాధి అవకాశాలు కలగడం, సరికొత్త వ్యవసాయ పద్ధతులు పరిచయం కావడం ద్వారా అదనపు ఆదాయ వనరులు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి ఎన్ ప్రసాద్, ఆర్ ఐ నరసింహారావు, ఎస్సారెల్పి ఏఈ సందీప్, ఎంపీ ఓ బాలయ్య, ఏపీఓ విజయలక్ష్మి, ఏపీఎం హేమంతిని, పంచాయతీ సెక్రెటరీ భవాని, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలనే పూజించండి

### ఆర్జీ -3 ఏపీఏ జి.యం. లు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 28 అక్షరం న్యూస్:**

మట్టి వినాయక విగ్రహాలను పూజిస్తూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై కాలనీ వాసులకు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ పరిసర గ్రామాల ప్రజల కోసం ఎన్నో సామాజిక, పర్యావరణ హిత కార్యక్రమాలు చేపడుతుందన్నారు. దానిలో భాగంగానే గత కొద్ది సంవత్సరాలుగా పరిసర గ్రామాల ప్రజలకు వినాయక చవితి పండగను పురస్కరించుకుని ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తుందన్నారు. సింగరేణి సంస్థ, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, రామగుండం ప్రాంతీయ కార్యాలయం వారి సంయుక్త ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కృత్రిమ రసాయన పదార్థాలతో తయారుచేసిన వినాయక విగ్రహాలు జల కాలుష్యానికి దారి తీస్తాయని, కావున అందరూ కూడా మట్టితో తయారైన వినాయక విగ్రహాలనే పూజిస్తూ భక్తి శ్రద్ధలతో వినాయక నవరాత్రులను ఘనంగా జరుపుకోవాలన్నారు. అందరికీ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఎపిఎ జి.యం సతీమణి వెంకటలక్ష్మి నాగేశ్వరరావు, పర్యావరణ అధికారి కిషన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివై పిఎం సునీల్ ప్రసాద్, సీనియర్ పిఓ పి.రాజేశం, తో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు, సేవా సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/28 ఆగస్టు/ అక్షరం న్యూస్:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్ట్ లో సెప్టెంబర్ 13 వ తారీకు జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు. యాక్సిడెంట్ కేసులు,సివిల్ కేసులు,చీటింగ్ కేసులు, చిట్ ఫన్డ్ కేసులు,భూతగాదా కు సంబంధించిన కేసులు,వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు,ట్రాఫిక్ చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, కుటుంబ తగాదాలు, బ్యాంకు లావాదేవీల కేసులు,టెలిఫోన్ బకాయిల కేసులు,కొట్టుకున్న కేసులు, సైబర్ క్రైమ్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు. ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# మంథని మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## 50 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలి

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు-28 అక్షరం న్యూస్**
గురువారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మంథని మండలంలో విస్తృతంగా పర్యటించారు.
మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఎరువుల చెక్ పోస్ట్, మంథని మున్సిపాలిటీకి సంబంధించి డంపింగ్ యార్డ్ ఏర్పాటు కోసం ఏక్లాస్ పూర్ గ్రామంలో ఎంపిక చేసిన స్థలాన్ని, మంథని పట్టణ హెడ్ క్వార్టర్ లో ఉన్న పుష్కర ఘాట్ ను కలెక్టర్ సందర్శించారు. అనంతరం మంథని పురపాలక కార్యాలయంలో అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి అడవి సోమన పల్లి గ్రామంలో 223 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కాగా 193 బేస్మెంట్, 90 గోడల స్థాయి, 60 స్లాబ్ దశలో ఉన్నాయని తెలిపారు. చివరి దశలో ఉన్న 50 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.
యూరియా చెక్ పోస్ట్ వద్ద 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని , సిబ్బంది షిఫ్ట్ పద్ధతిలో నియమించాలని, అక్రమ యూరియా రవాణా ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని అన్నారు.మంథని మున్సిపాలిటీ సంబంధించి ఏక్లాస్ పూర్ గ్రామ శివారులో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ లో సేగ్రిగేషన్ షెడ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని అన్నారు.
గోదావరి నదిలో భారీ వరదలు వస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వివిధ ప్రాజెక్టుల నుంచి విడుదల చేస్తున్న అవుట్ ఫ్లో వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైతే లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. మంథని పట్టణంలో చేపట్టిన మున్సిపల్ భవనం నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.పట్టణంలో ఆస్తి పన్ను వసూలు ఇంప్రూవ్ చేసుకోవాలని, వాణిజ్య వ్యాపార సంస్థల నుంచి ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ ఫీజులు 100 శాతం వసూలు చేయాలని అన్నారు. పట్టణంలో అనుమతులు లేకుండా ఎటువంటి నిర్మాణాలు జరిగిన వెంటనే కూల్చి వేయాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ వద్ద అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకన్న, రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, తహసిల్దార్ కుమార స్వామి, ఎంపిడిఓ శశి కళ, సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ భూములను పరిశీలించిన కలెక్టర్

**సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ భూములు సాగు చేయాలి**
**మహిళా స్వయం సహాయక ఉపాధి సంఘాలకు ఈ భూములు కేటాయించాలి**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/బుర్గంపాడు, అక్షరం న్యూస్ /ఆగస్టు 28:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బుర్గంపాడు మండలం మోరంపల్లి బంజర గ్రామపంచాయతీ పరిధిలోని జింకలగూడెం గ్రామం వద్ద ఖాళీగా ఉన్నటువంటి సీతారామ ప్రాజెక్ట్ కాలువకు చెందిన భూములను కలెక్టర్ జితేష్ వి పాటేల్ పరిశీలించారు. ఖాళీగా ఉన్నటువంటి భూములను మహిళ స్వయం సహాయక ఉపాధి సంఘాల ఆధ్వర్యంలో కూరగాయ పంటలను మరియు వాణిజ్య పంటలను సాగు చేపించవలసిందిగా అధికారులకు సూచించారు. ఈ భూముల్లో పంటలు పండించుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. మహిళాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని తెలిపారు. వాణిజ్య పంటలైన పట్టు పరిశ్రమ, మలబర వేప, వెదురు మొదలగు పంటలకు కావలసిన సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఇట్టి భూముల్లో ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా ఆక్రమించినచో చట్టరీత్య శిక్షింపబడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు,ఇరిగేషన్ అధికారులు, పంచాయతీ అధికారులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# వికలాంగుల హక్కుల పోరాట సమితి 18వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 28/అక్షరం న్యూస్ :-**
వికలాంగుల హక్కుల పోరాట సమితి విహెచ్పిఎస్ 18వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేసముద్రం అంబేద్కర్ సెంటర్లో జెండా ఆవిష్కరణ విహెచ్పిఎస్ గ్రామ అధ్యక్షులు ఎండీ. మహబూబ్ పాషా ఆధ్వర్యంలో జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపాక శంకర్,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు, పాల్గొని మాట్లాడుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గత 18 సంవత్సరాల నుండి 200 పెన్షన్ 500 మరియు 1500 మరియు 3000 మరియు నాలుగు వేల16 సాధించుకున్న చరిత్ర వికలాంగుల హక్కుల పోరాట సమితికి ఉన్నదని వారు తెలిపారు మరియు వృద్ధులు వితంతువులకు చేయూత పెన్షన్ దారులకు రెండు వందల పెన్షన్ 500 మరియు 1000 రూపాయలు మరియు 2000 సాధించిన ఘనత ఎమ్మార్పీఎస్.కు.ఉన్నదని వారు తెలిపారు భవిష్యత్తులో 2000 పెన్షన్ 4000 కావాలని మరియు 4000 పెన్షన్ 6000 కావాలనే వికలాంగుల హక్కుల పోరాట సమితి మరియు ఎమ్మార్పీఎస్ మందకృష్ణ నాయకత్వంలో సాధించుకుంటామని వారు తెలిపారు.మరియు వికలాం గులకు బ్యాటరీ సైకిల్ వికలాంగుల 2016 చట్టం అమలు మరియు వికలాంగుల జనాభా తమాషా ప్రకారం రిజర్వేషన్లు సంపాదించిన ఘనత విహెచ్పిఎస్ ఎమ్మార్పీఎస్ కు ఉందని వారు తెలిపారు. మరియు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించాలని 2016 చట్టం చూపెడుతుంది కాబట్టి ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వాలు తప్పనిసరిగా చట్టాలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.మరియు వికలాంగుల అవమాన అత్యాచార నిరోధక చట్టం సాధించడంలో వీహెచ్పీఎస్ కృషి ఉందని వారు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో విహెచ్పిఎస్ మండల నాయకులు చింతల రాములు, ఎండి రెహమాన్,విహెచ్పిఎస్ కల్వల గ్రామ అధ్యక్షులు సంఘ సంపత్,కేసముద్రం విలేజ్ గ్రామ అధ్యక్షులు దోతి వెంకటయ్య,వితంతువులు గూగులోత్,హమాలి,మరియు. లక్ష్మి,ఎమ్మార్పీఎస్ నాయకులు ఈదునూరి సామెల్ ఏర్పుల లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడుకుందాం.. మట్టి గణపతిని పూజిద్దాం

**మట్టి గణపతి విగ్రహ దాత పోకల అనుష -సతీష్ దంపతులు**



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 28/అక్షరం న్యూస్ :**
-కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో గల అమీనాపురం గ్రామంలో బీసీ కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించారు.గురువారం గణపతి విశిష్ట పూజా కార్యక్రమం నిర్వహణ లో విగ్రహ దాత పోకల అనూష -సతీష్ మరియు కమిటీ వారు పాల్గొని పూజను ఘనంగా నిర్వహించారు. కమిటీ వారు మాట్లాడుతూ గత 3 సంవత్సరాల నుంచి పర్యావరణాన్ని కాపాడుకుందాం అనే సంకల్పంతో మట్టి గణపతిని పూజిస్తున్నామని చెప్పి ఘనంగా రోజు విశేష పూజ కార్యక్రమాలు జరుపుకుంటున్నామని మరియు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లుగా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడిపంటలతో సంతోషంగా వర్ధిల్లాలని భక్తిశ్రద్ధలతో బొజ్జ గణపయ్యను పూజిస్తున్నట్లుగా ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు పోకల సతీష్, ఉపాధ్యక్షులు కొనకటి మధు, నూకల ఈశ్వర్, గౌరవ అధ్యక్షులు అనుముల ఉదయ్, కోశాధికారి ఆరూరి వినయ్, కార్యదర్శి బానోత్ రమేష్,అంబటి వెంకన్న,గౌరవ సలహాదారులు యారా సాగర్, గుగ్గిళ్ళ బ్రహ్మం, సర్వన్ ఉత్సవ కమిటీ సభ్యులు హరీష్, రేవంత్ కొనుకటి హరీష్ బన్నీ ఆరూరి ఉదయ్, కత్రోజు గణేష్,గుగ్గిళ్ళ వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ కొరకు మంత్రిని కలిసిన ఏఎంసీ చైర్మన్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 28 అక్షరం న్యూస్:**
కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కొరకు భూమి కేటాయించాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు కలిశారు. హైదరాబాదులోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్ లో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. కమాన్ పూర్ మండల పరిధిలోని జూలపల్లి గ్రామపంచాయతీ పరిధి జల్లిపల్లి లో 41 సర్వే నెంబరు నందు ఉన్నటువంటి ఐదు ఎకరాల 30 గుంటల స్థలంలో 20 గుంటలు స్మశాన వాటికపోగా ఐదు ఎకరాల స్థలాన్ని జూలపల్లి గ్రామానికి చెందిన వరి కొనుగోలు కేంద్రాన్ని వాడుకోవడం జరుగుతుంది. ప్రస్తుత భూమిని 20 సంవత్సరాల నుండి సింగరేణి ఖాళీగా ఉంచడం వలన అట్టి భూమి గ్రామపంచాయతీ పరిధిలో ఖాళీగా ఉంటోంది. దీంతో ఆ యొక్క భూమిని వ్యవసాయ మార్కెట్ కమిటీకి కేటాయించవలసిందిగా ఏఎంసీ చైర్మన్ మంత్రి శ్రీధర్ బాబును కోరడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు ఆ భూమిని పరిశీలించవలసిందిగా కలెక్టర్ ను ఆదేశించారు. వినతి పత్రం సమర్పించిన వారిలో రైతులు జబ్బర్ ఖాన్ బొజ్జ సతీష్, కామెర నరేష్, ఉన్నారు.

# కేసముద్రం లారీ అసోసియేషన్ అధ్యక్షునిగా అల్లి అశోక్ ఎన్నిక.







**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్ట్ 28 /అక్షరం న్యూస్:-**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ ను గురువారం ఎన్నుకున్నారు.ఈ అసోసియేషన్ అధ్యక్షునిగా అల్లి అశోక్, ఉపాధ్యక్షునిగా ధరావత్ బీమా నాయక్, కార్యదర్శిగా గుగులోతు వీరన్న, కోశాధికారిగా జలగం వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా చిర్రబోయిన యాకన్న, కార్యవర్గ సభ్యులుగా దశరథం, శ్రీనివాస్, నాగరాజు, యాదవ్ కుమార్, రాంబాబు, వై.రాజు, శివాజీ, రాజు, ఎస్.అశోక్, ప్రసాద్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు అల్లి అశోక్ మాట్లాడుతూ లారీ ఓనర్స్ సంక్షేమం కోసం కృషి చేస్తానని అన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత...



**- పర్యావరణ ప్రేమికుడు జోగినపెల్లి సంతోష్‌కుమార్**
**- ప్రతి ఒక్కరిలో ఆలోచన కలుగాలనే విత్తన గణపతుల పంపిణీ**
**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 28 అక్షరం న్యూస్:**
పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా గుర్తించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంథని పట్టణంలోని రాజగృహలో మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా చాలెంజ్ హరిత సేన లో భాగంగా విత్తన గణపతులను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులకు అందజేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో రావాలనే గొప్ప సంకల్పంతో మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌కుమార్ ముందుకు వెళ్తున్నారని అన్నారు. గ్రీన్ ఇండియా చాలెంజ్‌తో హరితహరం కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. పర్యావరణ ప్రేమికుడిగా పర్యావరణాన్ని కాపాడేందుకు చెట్లను పెంచేందుకు కోట్లాది రూపాయలు వెచ్చించిన మహోన్నతమైన వ్యక్తి జోగినపెల్లి సంతోష్‌కుమార్ అని కొనియాడారు. విత్తన గణపతులను తొమ్మిది రోజులు పూజించిన తర్వాత ఆ విగ్రహంపై నీళ్లు పోస్తే నీళ్ల ఎరువుగా మారుతాయని, అందులో ఉండే విత్తనం మొక్కగా ఎదుగుతుందని వివరించారు. గొప్పసంకల్పంతో ముందుకు వెళ్తున్న జోగినపల్లిసంతోష్ కుమార్ భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని, నియోజకవర్గ ప్రజల పక్షాన ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు.

# నిజాయితీని చాటుకున్న కోరుకొండపల్లి వాసి



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 28/అక్షరం న్యూస్ :**
-కేసముద్రం విలేజీ శివారులో గుగులోత్ చందు అను వ్యక్తి కేసముద్రం విలేజీ శివారులో మొబైల్ పోగుట్టుకోవడం జరిగింది. అట్టి మొబైల్ ముంజల. కుమారస్వామికి దొరికింది వెంటనే ఆ మొబైల్ ను నిజాయితీగా కేసముద్రం పోలీస్ స్టేషన్ లో సదరు వ్యక్తికి అప్పగించడం జరిగింది.

# భారత్‌లో తొలి టెస్లా షోరూం..
# జూలై నుంచి మోడల్ వై ఈవీల అమ్మకాలు..!




ఎలక్ట్రానిక్ కార్ల తయారీలో దిగ్గజంగా పేరొందిన టెస్లా కంపెనీ భారత్‌లో అడుగుపెట్టనుంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో తొలి షోరూం ప్రారంభించేందుకు టెస్లా యాజమాన్యం సిద్ధమవుతోంది. జూన్‌లో ముంబై కేంద్రంగా 'మోడల్ వై రేర్ వీల్ డ్రైవ్ ఎస్‌యూవీ' కార్లను అమ్మేందుకు సన్నాహకాలు చేస్తోంది. డిమాండ్‌ను బట్టి ఆ తర్వాత ఢిల్లీలోనూ షో రూం ఏర్పాటు చేయాలనే ప్రణాళికతో టెస్లా ఉందని న్యూయార్క్‌లోని బ్లూమ్‌బర్గ వార్తా కథనం పేర్కొంది.ప్రధాని నరేంద్ర మోడీ ఫిబ్రవరిలో అమెరికా పర్యటన సమయంలోనే భారత్‌లో టెస్లా విస్తరణకు బీజం పడిందని సదరు మీడియా సంస్థ తెలిపింది. ఆటోమొబైల్ రంగంలో కొత్త ఒరవడి సృష్టించిన టెస్లా కంపెనీ ఎలక్ట్రిక్ కార్ల మార్కెట్‌కు ఈసారి భారత్‌ను ఎంచుకుంది. యూరప్, చైనాలో అమ్మకాలు పడిపోవడంతో ఇండియాలో సొమ్ము చేసుకోవాలనే ఆలోచనతో ఉంది ఎలాన్ మస్క్ చెందిన ఈ సంస్థ.

అందులో భాగంగానే ముంబైలో తమ తొలి షోరూం ప్రారంభించడానికి టెస్లా ఏర్పాట్లు చకచకా చేస్తోంది. వచ్చే నెలలో అమ్మకాలకు సర్వం సిద్ధం చేయాలనే లక్ష్యంతో ఇప్పటికే చైనా, అమెరికాల నుంచి సూపర్ చార్జర్లు, కార్ యాక్సెసరీస్, ఇతర విడిభాగాలను పెద్ద సంఖ్యలో దిగుమతి చేసుకుందని బ్లూమ్‌బర్గ్ తమ కథనంలో వెల్లడించింది. అంతేకాదు మోడల్ వై రేర్ వీల్ డ్రైవ్ ఎస్‌యూవీలను చైనాలోని షాంఘైలో ఉన్న తమ ఫ్యాక్టరీ నుంచి భారత్‌కు తీసుకువచ్చింది టెస్లా. ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్లలో అత్యధిక అమ్మకాలతో రికార్డు నెలకొల్పిన వై మోడల్ కారు ధర పన్నులు, బీమా కలిపితే రూ. 48 లక్షలపైనే ఉండనుంది.

## కీలక రంగాలు కుదేలు.. గడిచిన 9 నెలల్లో ఇదే కనిష్ఠం

**ఏడాది క్రిందట 6.9 శాతంగా నమోదు చమురు, గ్యాస్, ఎరువులు, విద్యుదుత్పత్తి పేలవం**
**మేలో 0.7 శాతానికి వృద్ధిరేటు పరిమితం**




న్యూఢిల్లీ, జూన్ 20: దేశంలోని కీలక రంగాలు కుదేలయ్యాయి. గత నెలలో గడిచిన 9 నెలల్లోనే కనిష్ఠానికి వృద్ధిరేటు పడిపోయింది. ఈ ఏడాది మే నెలలో కేవలం 0.7 శాతంగానే ఉన్నట్టు శుక్రవారం కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన అధికారిక గణాంకాల్లో తేలింది. గత ఏడాది ఆగస్టులో మైనస్ 1.5 శాతంగా ప్రధాన మౌలిక రంగాల వృద్ధిరేటు నమోదవగా, ఆ తర్వాత ఇప్పుడే అంత దారుణంగా కీలక పరిశ్రమల పనితీరు కనిపించింది. ఇక నిరుడు మే నెలలో 6.9 శాతంగా కీలక రంగాల ఉత్పత్తిలో వృద్ధిరేటు ఉండగా.. ఈ ఏడాది ఏప్రిల్‌లో 1 శాతంగా ఉన్నది. అంతకుముందు ఫిబ్రవరి, మార్చి నెలల్లో వరుసగా 3.4 శాతం, 4.5 శాతంగా గణాంకాలు నమోదయ్యాయి.ఇదీ సంగతి.. ఎనిమిది కీలక రంగాల్లో నాలుగింటి పరిస్థితి అధ్వానంగా ఉన్నది. ముడి చమురు, సహజ వాయువు, ఎరువులు, విద్యుత్తు రంగాల్లో ఉత్పాదకత నిరాశపర్చింది. దీంతో సిమెంట్, ఉక్కు, బొగ్గు, రిఫైనరీ రంగాల్లో ఉత్పాదకత పెరిగినా ఓవరాల్‌గా కోర్ ఇండస్ట్రీ ఇండెక్స్ నిలబడలేకపోయింది. దేశీయ పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ)లో ఈ ఎనిమిది రంగాల వాటానే 40.27 శాతంగా ఉంటున్నది. ఈ నేపథ్యంలో దేశ జీడీపీ నేలచూపులు చూస్తున్న ప్రస్తుత తరుణంలో కీలక రంగాల పనితీరు అంతంతమాత్రంగానే ఉంటుండటం.. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) ఆర్థిక వృద్ధిరేటుపైనా అనుమానాలను రేకెత్తిస్తున్నది. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి రెండు నెలల్లో (ఏప్రిల్-మే) కీలక రంగాల వృద్ధిరేటు 0.8 శాతంగా ఉన్నది. గత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-మే నెలల్లో 6.9 శాతంగా నమోదైంది.ఐఐపీ డౌన్.. కీలక రంగాల ఉత్పాదక సూచీ గత నెలలో తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో ఐఐపీ గణాంకాలూ ఈసారి నిరాశాజనకంగానే ఉంటాయని దేశీయ ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనా వేస్తున్నది. ఈ క్రమంలోనే మే నెలలో ఐఐపీ గణాంకాలు 1.5 శాతం నుంచి 2.5 శాతంగా ఉండొచ్చని పేర్కొన్నది. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఐఐపీ 2.7 శాతంగా నమోదైంది. మార్చితో పోల్చితే 1.2 శాతం తగ్గింది. నాడు 3.9 శాతంగా ఉన్నది.

# బిజినెస్

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు. బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..



వెండి ధరలు కేజీకి రూ. 100 మేర తగ్గాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)

హైదరాబాద్‌లో రూ. 1, 00, 470, రూ. 92, 090
విజయవాడలో రూ. 1, 00, 470, రూ. 92, 240
ఢిల్లీలో రూ. 1, 00, 620, రూ. 92, 660
ముంబైలో రూ. 1, 00, 470, రూ. 92, 090
వడోదరలో రూ. 1, 00, 520, రూ. 92, 140
కోల్‌కతాలో రూ. 1, 00, 470, రూ. 92, 090
చెన్నైలో రూ. 1, 00, 470, రూ. 92, 090
బెంగళూరులో రూ. 1, 00, 470, రూ. 92, 090
కేరళలో రూ. 1, 00, 470, రూ. 92, 090
పుణెలో రూ. 1, 00, 470, రూ. 92, 090

ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కేజీకి)

హైదరాబాద్‌లో రూ. 1, 19, 900
విజయవాడలో రూ. 1, 19, 900
ఢిల్లీలో రూ. 1, 09, 900
చెన్నైలో రూ. 1, 19, 900
కోల్‌కతాలో రూ. 1, 19, 900
కేరళలో రూ. 1, 19, 900
ముంబైలో రూ. 1, 09, 900
బెంగళూరులో రూ. 1, 09, 900
వడోదరలో రూ. 1, 09, 900
అహ్మదాబాద్‌లో రూ. 1, 09, 900

గమనిక: పైన పేర్కొన్న బంగారం, వెండి రేట్లు ఎప్పటికప్పుడూ మారుతుంటాయి. కాబట్టి వీటిని కొనుగోలు చేసే సమయంలో మళ్లీ ధరలు తెలుసుకోవాలని సూచన.

భౌగోళికంగా ఉద్రిక్త పరిస్థితుల కారణంగా బంగారం (%స్రశీశ్రీ‌స%), వెండి (%ంఱశ్రీజవతీ%) ధరలు ఆల్‌టైమ్ గరిష్టానికి చేరువలో ట్రేడ్ అవుతున్నాయి. నిన్నటితో పోల్చుకుంటే ఈ రోజు బంగారం ధరల్లో స్వల్ప తగ్గుదల నమోదైంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (జూన్ 21న) ఉదయం 6.30 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. 1, 00, 470కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 92, 090కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే బంగారం ధర ఈ రోజు దాదాపు రూ.600 వరకు తగ్గింది

ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 00, 620కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 92, 240కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 00, 470కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 92, 090కి చేరింది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## ఫిష్ ఫింగర్స్ ఒక గిన్నెలో చేప ముక్కలు, నిమ్మరసం, కొద్దిగా ఉప్పు, మిరియాల పొడి వేసి బాగా కలిపి పావుగంటపాటు ఫ్రిజ్‌లో పెట్టాలి.



చేప ముక్కలు (చర్మం, ముళ్లు తీసి నిలువుగా, సన్నగా కోసినవి): ఒక కప్పు, గుడ్లు: రెండు, మైదా: పావు కప్పు, బ్రెడ్ క్రంబ్స్: అర కప్పు, చిన్నగా తురిమిన అల్లం, వెల్లుల్లి, కొత్తిమీర, పచ్చిమిర్చి: అర టీస్పూన్ చొప్పున, ఆవాల పేస్ట్, రెడ్‌చిల్లీ ఫ్లేక్స్, మిరియాల పొడి: అర టీస్పూన్ చొప్పున, నిమ్మరసం: రెండు టీస్పూన్లు, ఉప్పు: తగినంత, నూనె: వేయించడానికి సరిపడా.

తయారీ విధానం..ఒక గిన్నెలో చేప ముక్కలు, నిమ్మరసం, కొద్దిగా ఉప్పు, మిరియాల పొడి వేసి బాగా కలిపి పావుగంటపాటు ఫ్రిజ్‌లో పెట్టాలి. తర్వాత చేప ముక్కల్లో గుడ్లు, తురిమిన అల్లం, వెల్లుల్లి, కొత్తిమీర, పచ్చిమిర్చి, ఆవాల పేస్ట్, రెడ్‌చిల్లీ ఫ్లేక్స్, మైదా వేసి బాగా కలిపి మరో అరగంటపాటు ఫ్రిజ్‌లో ఉంచాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి వేడిచేయాలి. ఒక ప్లేటులో బ్రెడ్ క్రంబ్స్ వేసి దాంట్లో ఒక్కో చేప ముక్కనూ బాగా దొర్లించి, కాగిన నూనెలో దోరగా కాల్చుకుంటే ఫిష్ ఫింగర్స్ సిద్ధం. ఇంకెందుకు ఆలస్యం?

## వాము ఆకు ఇడ్లీ పచ్చడి



కావలసిన పదార్థాలు:
వాము ఆకులు: పది
పచ్చి మిరపకాయలు: మూడు
పుట్నాల పప్పు: కప్పు
చింతపండు: నిమ్మకాయంత
పోపుగింజలు: స్పూను
కొత్తిమీర: నాలుగు రెమ్మలు
నూనె: ఒక టేబుల్ స్పూను
ఉప్పు: తగినంత

తయారీ విధానం:
ముందుగా చింతపండు గుజ్జు తీసి పక్కన పెట్టుకోవాలి. తర్వాత వాము ఆకులు కడిగి మిక్సీ జార్‌లో వేయాలి. పుట్నాలు, పచ్చి మిరపకాయలు, ఉప్పుతోపాటు చింతపండు రసం కూడా జోడించి, కొద్దిగా నీళ్లు కలిపి మిక్సీ పట్టుకోవాలి. దీన్ని ఒక గిన్నెలోకి తీసుకోవాలి. కొత్తిమీర సన్నగా తరిగి పచ్చడి మీద చల్లాలి. తర్వాత బాణట్లో నూనె పోసి పోపు గింజలువేసి, చిటపటలాడాక పచ్చట్లో వేస్తే%శా% ఇడ్లీల్లోకి నోరూరించే వామాకు పచ్చడి రెడీ!.

## సంక్రాంతికి చేసుకునే ఈ పిండి వంటకాలతో అన్ని లాభాలు ఉన్నాయా?

మకర సంక్రాంతి భారతీయులకు పంటకోతల పండుగ. అంతేకాదు ఇక్కడినుంచి చలి తగ్గి పగటికాలం పెరుగుతుంది. అందుకే ఈ పండుగలో సూర్యుడి ఆరాధన ప్రధానంగా ఉంటుంది. పంటకోతల పండుగ కాబట్టి, సంక్రాంతి అంటే నోరూరించే తీపి, కారపు వంటకాల మిశ్రమం. తెలంగాణలో ప్రధాన వంటకాలైన పొంగల్, నువ్వుల లడ్డూలు, సకినాలు నోటికి రుచితోపాటు శరీరానికి ఆరోగ్యాన్నీ ప్రసాదిస్తాయి. సంక్రాంతి సందర్భంగా ఆరుబయట పతంగులు ఎగరవేయడం వల్ల శరీరానికి తగినంత సూర్యరశ్మి సోకుతుంది. విటమిన్ డి వంటబడుతుంది.



నువ్వుల లడ్డు

సంక్రాంతి వంటల్లో తప్పకుండా ఉండే మిఠాయి నువ్వుల లడ్డు. నువ్వులు, బెల్లం, పల్లీలు, యాలకుల పొడితో చేసే ఈ లడ్డూలు తియ్యదనంతోపాటు ఆరోగ్యాన్ని కూడా ప్రసాదిస్తాయి. నువ్వులు ఎన్నో విటమిన్లు, ప్రొటీన్లు, ఐరన్, క్యాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటి ఆక్సిడెంట్స్‌కు నెలవులు. ఇవి రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్‌ను, రక్తపోటును అదుపులో ఉంచుతాయి. ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. జీర్ణశక్తిని పెంచుతాయి. నువ్వులు శక్తి వనరులు కూడా! ఇక బెల్లం బరువు తగ్గడానికి, డయాబెటిస్, కొలెస్ట్రాల్ నిర్వహణకు దోహదపడుతుంది. ఊపిరితిత్తులకు మేలుచేస్తుంది. ప్రొటీన్లు సమృద్ధిగా ఉండే పల్లీలతో కూడా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. యాలకులు గుండె ఆరోగ్యానికి మేలుచేస్తాయి. పొంగల్.. దక్షిణ భారతదేశంలో ఇష్టంగా తినే ఆహార పదార్థం పొంగల్. బియ్యం, పెసరపప్పు, మిరియాలు, ఇంగువ, కరివేపాకు, జీలకర్ర, అల్లంతో దీన్ని తయారుచేస్తారు. పొంగల్‌లో వాడే పెసరపప్పులో ప్రొటీన్లు, ఫైబర్, ఫోలేట్, విటమిన్ కె, సి సమృద్ధిగా ఉంటాయి. పెసరపప్పు.. మధుమేహం, కొలెస్ట్రాల్ అదుపులో ఉంచుతుంది. కాలేయం ఆరోగ్యానికి అండగా నిలుస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఇంగువ జీర్ణ సమస్యలకు మంచి ఔషధం. కరివేపాకు జీర్ణకోశ రుగ్మతలు, మొలలు, ఒంటినొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అల్లం చలికాలంలో పీడించే జలుపు, దగ్గు, కీళ్లనొప్పులను నివారిస్తుంది. సకినాలు. ఉత్తర తెలంగాణలో సంక్రాంతి పండుగ ప్రత్యేక పిండివంట సకినాలు. బియ్యంపిండి, వాము, నువ్వులు ప్రధాన సంబారాలు. ఈ పదార్థాల్లో ఫైబర్, ప్రొటీన్లు, విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. వాము కఫాన్ని తగ్గిస్తుంది. నువ్వులు ఎముకలు కొరికే చలిని కాచుకునేందుకు తగిన ఉష్ణాన్ని అందిస్తాయి.

## వినాయకుడి మండపాలు సందర్శన.. పూజలు



జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ )ఆగస్టు 28: మండల కేంద్రంలోని వినాయక మండపాలను వెస్ట్ జోన్ జనగామ డీసీపీ రాజవ హేంద్ర నాయక్ గురువారం సందర్శించి నిబంధనల మేరకు ఏర్పాటు చేశారా..లేదా అని పరిశీలించి ఉత్సవ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అనంతరం కుర్మవాడలోని శ్రీవిఘ్నేశ్వర యూత్ ఏర్పాటు చేసిన మండలంలో ఆయన పూజలు చేశారు. కార్యక్రమంలో సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ దూదిమెట్ల నరేష్, యూత్ సభ్యులు పేర్నె కార్తిక్, అనిల్. రాజు, సునీల్, అవినాష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులనే పూజిద్దాం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఆగస్టు 28: వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడ దాం అని స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకుడు నీలం యువరాజ్ అన్నారు. మండల కేంద్రంలో వినాయక చవితి సందర్భంగా నీలం యువరాజ్ మట్టి గణపతి విగ్రహాలను బుధవారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువరాజ్ మాట్లాడుతూ రసాయనలతో తయారుచేసిన ప్రతిమలతో నీటి కాలుష్యం పెరిగిపోతుంది అన్నారు, మట్టి ప్రతిమలను పూజించి పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని అన్నారుకార్య క్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, గాదె మహేందర్ రెడ్డి, మహమ్మద్ బాసు మియా, కడారి రవి, రాజ్ కుమార్,సూర్యతేజ తదితరులు పాల్గొన్నారు.

## చెరువును సందర్శించిన అదనపు కలెక్టర్



కరీంనగర్, తిమ్మాపూర్ ఆగష్టు 28 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం గొల్లపల్లిలో బుధవారం కురిసిన వర్షానికి తెగిన బొమ్మలకుంట చెరువును గురువారం జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్,ఆర్డీవో మహేశ్వర్, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఏటా వర్షాకాలంలో చెరువు కట్టతెగి ఇబ్బందలకు గురౌతున్నామని, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలంటూ గ్రామస్తులు,రైతులు తమ ఆవేదన వెళ్ళబోసుకోగా వెంటనే చెరువుకు మరమ్మతులు చేపట్టాలని నీటిపారుదలశాఖ అధికారులను ఆదేశించి మత్తడి దునుకుతున్న నల్లచెరువును కూడా అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఆర్ఐ లక్ష్మారెడ్డి, కార్యదర్శి శారధ,కాంగ్రెస్ నాయకులు తదితరులు అదనపు కలెక్టర్ వెంట పరిశీలనలో పాల్గొన్నారు.

## విద్యుత్తు అమరులకు నివాళులు



జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ ) ఆగస్టు 28: తెలుగుదేశం ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అవలంబిస్తున్న విద్యుత్తు సంస్కరణలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమిస్తున్న తరుణంలో హైదరాబాద్ బషీర్ బాగ్ లో 28 ఆగస్టు 2000 సంవత్సరంలో పోలీసులు జరిపిన కాల్పులలో బాలస్వామి. రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి మృతి చెందారని అప్పటి నుండి ప్రతి యోటా విద్యుత్ అమరుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ తెలిపారు. మండల కేం ద్రంలోని సిపిఎం కార్యాలయంలో గురువారం విద్యుత్తు అమరుల ముగ్గురి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కడారి ఐలయ్య, పొదల లవకుమార్, అంజనేయులు, రాములు, మ ల్లయ్య, రవి, వెంకటయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వహించాలి.

**డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్,సేఫ్టీ ఆఫీసర్,కె హీరాలాల్**



మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 28/అక్షరం న్యూస్ :-డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్,సేఫ్టీ ఆఫీసర్ మహబూబాబాద్ కె. హీరాలాల్ కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి మరియు అర్పణపల్లి గ్రామంలో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులతో మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు. వ్యవసాయ పొలాల దగ్గర స్టార్టర్ లకు మరియు మోటార్ లకు ఎర్తింగ్ చేసుకోవాలని అలాగే ఇంటి దగ్గర కూడా ఎర్తింగ్ చేసుకోవాలని తెలిపారు. దుస్తువులు ఆరవేయడానికి ఐరన్ వైర్ వాడకూడదని చెప్పారు. ఉప్పరపల్లి మరియు అర్పనపల్లి గ్రామంలోనీ రైతులకి ఉన్నటువంటి విద్యుత్ సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేలా ఏఈ కి సూచనలు అందించారు. ఈ వర్షాకాలంలో చెట్లు విరిగి లైన్ ల మీద పడడం లేదా లైన్ తెగి కింద పడిపోయినప్పుడు వెంటనే రైతులు తమ లైన్మెన్ లేదా ఏఈ కి సమాచారం అందించాలని కోరారు. విద్యుత్ ప్రమాదాల సమయం లో విద్యుత్ టోల్ ఫ్రీ నంబర్ 1912 ఉపయోగించుకోవాలని తెలిపారు. కేసముద్రం సెక్షన్ లో పనిచేస్తున్న ఇంజనీర్లకు మరియు విద్యుత్ సిబ్బందికి విద్యుత్ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం. ఐలయ్య ఏడ్ ఈ, కే.రాజు ఏఈ మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇవ్వాలి

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయా హస్తం పథకాన్ని తక్షణమే అమలు చేయాలి**

**గొడిశాల వెంకన్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి**



మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 28/అక్షరం న్యూస్ :-కేసముద్రం మండల కేంద్రంలోని ఎంపీడీవో క్రాంతి కి సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని ఇవ్వడం అయినది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఎస్సీ,ఎస్టీలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయహస్తం పథకంలో భాగంగా అర్హులైన వారందరికీ రూ. 12 లక్షలు ఇస్తామని, మహిళలకు నెలకురూ .2500 ఇస్తామని,భూమిలేని పేదలందరికీ సంవత్సరానికి రూ 12000 వేలు ఇస్తామని, అర్హులైన వారందరికీ పెన్షన్స్ ఇస్తామని,వికలాంగులకు 4016 నుండి 6 వేలకు పెంచి ఈస్తామని,వృద్ధులకు ,వితంతువులకు,మిగతా వారందరికీ 2 వేల నుండి 4000 ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు కావస్తున్న ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి తూతు మంత్రంగా కొంతమేరకు మాత్రమే అమలుచేసి మిగతా వాగ్దానాలన్నీ అమలు చేయకుండా కాలయాపన చేస్తు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థిని,విద్యార్థులకు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.10000 లు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదని మధ్యాహ్న భోజనం కార్మికులకు ప్రభుత్వమే గ్యాస్ సిలిండర్లు,కోడిగుడ్లు సప్లై చేయాలని,కార్మికులకు గత 8 నెలల పెండింగ్ కోడిగుడ్ల బిల్లులు రాక కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఉపాధి హామీ కూలీలకు పెండింగ్లో ఉన్న బిల్లులు తక్షణమే చెల్లించాలని వివిధ పాఠశాలల్లో స్కావెంజర్లుగా (స్వీపర్లుగా) పనిచేస్తున్న వారందరికీ ప్రతినెల నెల వేతనాలు చెల్లించాలని, కనీసం వేతనం నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలని రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని లేనియెడల దశలవారీగా సిపిఎం పార్టీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు చాగంటి కిషన్,జల్లె జయరాజు,వేల్పుగొండ సావిత్ర,సోమరపు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయకచవితి వేడుకలు





జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఆగస్టు 28: వినాయకచవితి వేడుకలు మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో మండపాలను విద్యుద్దీపాల అలంకారణతో అందంగా తీర్చిదిద్ది గణేష్ నవరాత్రులను ప్రారంభించారు. గణనాథున్ని ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. కాగా బ్యాంక్ స్ట్రీట్ లో అతిపెద్ద వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి ఫంక్షన్ హాల్ లో గణేశుని ప్రతిష్టించారు, అర్చకులు చవితి మహత్యాన్ని వివరించారు. కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు వై.కుమార్ గౌడ్, కూరెళ్ల పెద్దఉపేందర్, మండల కాంగ్రెస్ అధ్యకుడు కోళ్ల రవిగౌడ్, కోళ్ల సాయికుమార్, అంజనేయులు, శ్రీనివాస్, సురేష్, సందీప్. రాజు, పిండిప్రోలు శ్రీనివాస శర్మ. నిఖిల్. ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన రామగుండం ఎమ్మెల్యే ఎస్ రాజ్ ఠాకూర్

**అన్ని విభాగాలను పరిశీలించిన ఎమ్మెల్యే**





జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 28 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీంతో ఆసుపత్రి వర్గాలు ఒక్కసారిగా హడలిపోయాయి. ఆసుపత్రిలో ఉన్న అన్ని విభాగాలను ఆయన పరిశీలించారు. వివిధ విభాగాలలో ఉన్న పేషంట్లను కలిసి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వైద్యం ఏ విధంగా అందుతుందని పర్యవేక్షించారు. ఆసుపత్రి రెసిడెన్షియల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజు వెంటనే ఎమ్మెల్యేను కలిసి అన్ని విభాగాలను చూపించారు. ఆస్పత్రి లో ఉన్న పరిస్థితులను ఎమ్మెల్యే కు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఏ ఒక్కరికి వైద్యపరంగా ఇబ్బందులు ఉండకూడదని ఖరాఖండిగా వైద్యులకు సూచించారు. 24 గంటలు వైద్య సేవలు అందించాలని వైద్యులకు, ఆసుపత్రి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కొత్తగా నిర్మాణం జరుగుతున్న ఆసుపత్రి భవన నిర్మాణాలను పరిశీలించారు. పూర్తి నాణ్యతతో నిర్మాణపు పనులు జరగాలని సదరు కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి జాప్యం జరిగిన... లోపాలు జరిగిన ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంతల రాజేష్ మహంకాళి స్వామి పాత పెల్లి ఎల్లయ్య ముస్తఫా, మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు ఉన్నారు.

## వరద నీటిలో మునిగిన లారీ యార్డును పరిశీలించిన రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాగూర్

**లారీ యజమానులకు అండగా ఉంటా: ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్**





జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : గోదావరిఖని పట్టణం శివారు గోదావరి నది సమీపంలో ఉన్న రామగుండం లారీ యజమానుల సంక్షేమ సంఘం సంబంధించిన యార్డును గురువారం సాయంత్రం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి వెళ్లి పరిశీలించారు. గోదావరిఖని నదికి సమీపంలో ఉండడం వల్ల సుమారు లారీ యార్డులోని ఎకరం స్థలంలో భారీగా వరద నీరు చేరుకొంది. వర్షం వచ్చిందంటే చాలు లారీ యార్డు నీట మునుగుతుంది. ఇదే క్రమంలో గురువారం ఉదయం నుంచి భారీగా వరద నీరు యార్డులోకి వచ్చి రెండు లారీలు నీటి మునిగాయి. అప్రమత్తమైన యజమానులు వాటిని జాగ్రత్తగా బయటకు తీశారు. అయితే లారీ యజమానులు ఎవరు అధైర్య పడవద్దని, వారికి అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే దృష్టికి తీసుకురావాలని అన్నారు. లారీ అసోసియేషన్ కార్యాలయం, లారీల యార్డు పరిశీలించిన అనంతరం లారీల యజమానులతో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే వెంట అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి లారీ యజమానులు, డ్రైవర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.







## నవరాత్రి ఉత్సవాలతో సామాజిక సమానత్వం వెల్లివిరియాలి

- ప్రపంచానికి భారతీయ సంస్కృతులు ఆదర్శం
- సమాజ పురోగమనానికి మన సంప్రదాయాలు దోహదపడాలి
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని
- చవితి ఉత్సవాల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /28 ఆగస్టు / అక్షరం న్యూస్: వినాయక చవితి పర్వదినం సందర్భంగా గణేష్ టెంపుల్, శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలను తిలకించారు. అనంతరం పట్టణ, పరిసర ప్రాంతాలు, గ్రామాల్లో ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఐ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరాలో కేంద్రం విఫలం

- డిమాండుకు అనుగుణంగా యూరియా అందించాలి
- రైతులకు నష్టంభారినపడితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే బాధ్యత
- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/28 ఆగస్టు/ అక్షరం న్యూస్ :

డిమాండుకు అనుగుణంగా రైతులకు యూరియా సరఫరా చేయడంలో కేంద్రంలోని మోడీ సర్కార్ పూర్తిగా విఫలమైందని సిపిఐ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘాల నాయకులు ఆరోపించారు. యూరియా కొరతను నివారించాలని డిమాండ్ చేస్తూ ఏఐకేఎస్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కొత్తగూడెం, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్ మండల తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అప్పులు చేసి సాగు ప్రారంభించిన రైతులకు సకాలంలో యూరియా అందకపోవడం రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేస్తామని చెప్పిన కేంద్రం ఇప్పటివరకు 5.62 లక్షల మెట్రిక్ టన్నుల యురియానే అందించి చేతులు దులుపుకుందని, దీంతో యూరియా కొరత ఏర్పడి రైతులు దిక్కుతోచని స్థితిలోకి చేరారని, ఇప్పటికే అప్పులఊబిలో కూరుకుపోయిన రైతులు యూరియా కొరతతో మరింత నష్టాలబారినపడి ఆత్మహత్యలకు ప్రేరేపించబడే ప్రమాదం పరిస్థులు ఏర్పడ్డాయన్నారు. తక్షణమే డిమాండుకు అనుగుణంగా యూరియా సరఫరా చేయాలనీ డిమాండ్ చేశారు. కార్యక్రమాల్లో నాయకులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, కొమారి హన్మంతరావు, దీటి లక్ష్మీపతి, జక్కుల రాములు, దారా శ్రీనివాస్, నూనావత్ గోవిందు, గుత్తుల శ్రీనివాస్, షాహీన్, నీడాల సుధాకర్, రాంజీ, కోడి లింగయ్య, జలీల్ పాషా తదితరులు పాల్గొన్నారు.







## పాలకులను ధైర్యంగా నిలదీసిన ధీరుడు సురవరం

**నైతిక విలువలకు కట్టుబడిన మహోన్నత వ్యక్తి సురవరం.**

**18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించాలని పోరాడిన వ్యక్తి సూరవరం.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/28 ఆగస్టు / అక్షరం న్యూస్ : కొత్తగూడెం పాలకులను ధైర్యంగా నిలదీసిన ధీరుడు, గొప్ప కమ్యూనిస్టు యోధుడు, ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అని ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వరక అజిత్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అజిత్ మాట్లాడుతూ మంచి కమ్యూనిస్టుగా ఉత్తమ పార్లమెంటేరియన్ గా పనిచేసిన ఆయన తన తుది శ్వాస వరకు ప్రజల తరపున పోరాడారన్నారు. విద్యార్థి రాజకీయాలనుండి తన ప్రస్థానాన్ని ప్రారంభించి ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా విద్యార్థుల యువజనుల సమస్యలపై ఉద్యమాలు నిర్వహించడంతోపాటుగా భారత కమ్యూనిస్టు పార్టీ లో పనిచేస్తూ అత్యున్నత స్థాయిలో జాతీయ ప్రధాన కార్యదర్శిగా రెండుసార్లు ఎన్నికై రైతుల కార్మికుల పేద మధ్య తరగతి ప్రజల సమస్యల పరిష్కారం కోసం దేశం మొత్తంగా సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహించే విధంగా కార్యాచరణ రూపొందించి అమలు చేసిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అనీ, రెండు పర్యాయాలు నల్గొండ పార్లమెంటు సభ్యుడుగా అత్యధిక మెజారిటీతో ఎన్నికై పార్లమెంటులో ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పాలకులను ధైర్యంగా నిలదీసిన ధీరుడు సురవరం అని, విలువలకు నిజాయితీకి కట్టుబడి ఉత్తమ కమ్యూనిస్టుగా తన తుది శ్వాస వరకు పోరాడిన గొప్ప కమ్యూనిస్టు సురవరం సుధాకర్ రెడ్డి. దేశంలో ధనిక పేద తేడాలు లేని దోపిడీలు లేని అసమానతలు లేని సమ సమాజాన్ని నిర్మించడం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహించండి సోషలిస్టు సమాజాన్ని నిర్మించాలని పోరాటాల్లో పాల్గొని అనేక అక్రమ కేసులు,జైళ్లు, నిర్భంధాలు ఎదుర్కొని ధైర్యంగా పోరాడిన దీరుడు సురవరం సుధాకర్ రెడ్డి,తన ఆశయమైన మార్క్సిజం లేనినిజం వెలుగులో భారత దేశంలో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే వరకు అన్ని వర్గాల ప్రజల పోరాటాలలో పాల్గొనడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని అజిత్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్ వినయ్ జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్ జిల్లా సమితి సభ్యులు కల్పన దీవెన స్వప్న స్రవంతి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## బషీర్ బాగ్ విద్యుత్ పోరాట అమరవీరుల త్యాగాన్ని వృధాకానివ్వం

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
- సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా 'బషీర్ బాగ్ డే'



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/28 ఆగస్టు / అక్షరం న్యూస్ :

బషీర్ బాగ్ విద్యుత్ పోరాట అమరవీరుల త్యాగాన్ని వృధాకానివ్వబోమని, వారి పోరాట స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడతామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా స్పష్టం చేశారు. పేద, మధ్యతరగని వర్గాలు, రైతులకు భారంగా మారిన విద్యుత్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వామపక్షాలు చేపట్టిన చేలో అసెంబ్లీ కార్యక్రమం సందర్భంగా 'బషీర్ బాగ్'లో అప్పటి ప్రభుత్వం జరిపిన కాల్పుల్లో అమరులైన బాలస్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డిలను స్మరిస్తూ వారి చిత్రపఠం వద్ద గురువారం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో వాళులర్పిచారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ పాతికేళ్ల క్రితం జరిగిన విద్యుత్ పోరాటం చరిత్రాత్మకమని, కమ్యూనిస్టు కార్యకర్తవు పోరాట స్ఫూర్తిని మరింత పెంచిందన్నారు. పేదలకోసం ప్రాణాలనుసైతం ఫణంగా పెట్టేది కమ్యూనిస్టులేనని బషీర్ బాగ్ పోరాటం చాటిచెప్పిందన్నారు. విద్యుత్ అమరవీరుల త్యాగం, నాటి పోరాటంతోనే ఉచిత విద్యుత్ పథకానికి అంకురార్పణ జరిగిందని గుర్తుచేశారు. విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న పాలకులపై తిరగబడాలని, ప్రజలను చైన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి ఎస్ కె షాహీన్, పట్టణ నాయకులు గుత్తుల శ్రీనివాస్, ప్రజానాట్య మండలి నాయకులూ జోగా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు ఐక్యమత్యానికి వేదికగా నిలవాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా
- మధురబస్తిలో గణేష్ మహాఅన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన నేత



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /28 ఆగస్టు/ అక్షరం న్యూస్:

పండుగలు, ఉత్సవాలు ప్రజల మధ్య ఐక్యతకు, సోదరబాబాన్ని పెంపొందించేందుకు వేదిక కావాలిని సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ ఎ.కె. సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోనిల 30వ వార్డు, మధురబస్తిలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉత్సవ కమిటీ గురువారం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రజల కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శమన్నారు. కులమతాలకతీతంగా అన్ని పండుగలు కలిసిమెలిసి నిర్వహించుకోవడం మన ప్రాంతంలోనే కాకుండా యావత్ భారతదేశంలో జరుపుకోవడం ఐక్యతకు నిదర్శనమన్నారు. గణేష్ ఉత్సవ కమిటీలు ఉత్సవాలు ఘనంగా నిర్వహించడమేకాకుండా పేదలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టడం, అందరిని ఏకతాటిపైకి తీసుకురావడం అభినందనీయమని, ఈ ఆనవాయితీను భవిష్యత్తులోనూ కొనసాగించి ప్రజల్లో ఐక్యతను పెంపొందించాలని సూచించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కందుల భాస్కర్, 30వ వార్డు మాజీ కౌన్సిలర్ నేరెళ్ళ సమైఖ్య, నాయకులు పిడుగు శ్రీనివాస్, పీక కృష్ణ, మంచినీళ్లు విజయ్, సుధాకర్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గణనాధునికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



మహబూబాబాద్/కేసముద్రం/ఆగస్టు 28/అక్షరం న్యూస్ :- కేసముద్ర మున్సిపాలిటీ అమీనాపురం గ్రామంలో బీసీ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విశేష పూజ కార్యక్రమం లో పాల్గొన్న దంపతులు నూకల బ్రహ్మం-నూకల శ్రీలత వారి కుమారుడు కూతురు నూకల శ్రీలత లాస్య ప్రియ అయిన భక్తి శ్రద్ధలతో పూజలో పాల్గొని గణనాథుని ఆశీస్సులు పొందినారు..

## ముఖ్యమంత్రి ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మండలేముల కపర్ది శర్మ..



కరీంనగర్/జమ్మికుంట/ ఆగస్టు 28 /అక్షరం న్యూస్:
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు జమ్మికుంట పట్టణానికి చెందిన ఆస్థాన వేద పండితులుబ్రహ్మశ్రీ మండేముల కపర్ది శర్మ ఘనంగా నిర్వహించారు.సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ని తన నివాసంలో కుటుంబసభ్యులతో కలిసి కాపర్తి శర్మ పూజలు చేశారు. వేద పండితులు సీఎం కుటుంబసభ్యులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఎం సతీమణి గీత, కుమార్తె నైమిషా రెడ్డి దంపతులు, మనవడు రేయాన్ని పాల్గొన్నారు.


## వరల్డ్ ఛాంపియన్ తానిపర్తి చికితకు స్వాగతం..

- ఆర్చరీ విభాగంలో ప్రపంచ యూత్ ఛాంపియన్ గా నిలిచిన చికిత పెద్దపల్లి నివాసి అయినందుకు ఎంతో గర్వకారణంగా ఉంది..
- కుమారి తానిపర్తి చికితకు నా అభినందనలు..
- పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 28 అక్షరం న్యూస్
అండర్ 21 కేటగిరి ఫైనల్ లో కొరియాకు చెందిన పార్క్ యేరీన్ పై విజయం సాధించి స్వర్ణ పతకం చేజిక్కించుకున్న పెద్దపల్లి నియోజకవర్గ ముద్దుబిడ్డ ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన కుమారి. తానిపర్తి చికిత మొదటి సారిగా హైదరాబాద్ కి విచ్చేసిన సందర్భంగా రాజీవ్ గాంధీ విమానాశ్రయంలో తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రివర్యులు వాకిడి శ్రీహరి గారు, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి గారు మరియు పలువురు ఎమ్మెల్సీ బలమురి వెంకట్ టి కలిసి ఘన స్వాగతం పలికిన తదుపరి శుభాకాంక్షలు తెలిపిన పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు క్రీడా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాద్ నియోజకవర్గ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బాధావత్ పవన్ కళ్యాణ్ నియామకం.



మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్ట్ 28/అక్షరం న్యూస్ :-నియామక పత్రాన్ని అందజేసిన డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్,గురువారం మహబూబాబాద్ జిల్లాలోని డిసిసి కార్యాలయంలో కేసముద్రం మండలం సబ్ స్టేషన్ తండాకు చెందిన బాధావత్ పవన్ కళ్యాణ్ కు యువజన కాంగ్రెస్ మహబూబాబాద్ నియోజకవర్గ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు.ఈ మేరకు నియామక పత్రాన్ని డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డి,స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్, నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బాదావత్ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జెక్కిడి శివ చరణ్ రెడ్డి కి,డిసిసి అధ్యక్షులు భరత్ చంద్రా రెడ్డి,కి ఎమ్మెల్యే మురళి నాయక్ కి,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్ కి,డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి కి,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గార్లపాటి సాయి తేజ,కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డిసిసి అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి నాయకత్వంలో శక్తివంచన లేకుండా పార్టీ బలోపేతం కోసం కోసం కృషి చేస్తానని తెలిపారు.

# జమ్మికుంటలో అస్తవ్యస్తంగా మారిన వసతి గృహాలు

- యెండ్లు గడిచినా మరమ్మత్తులు చేపట్టని భవనాలు
- పి డి ఎస్ యు విద్యార్థి పోరుబాట యాత్ర లో వెలుగులోకి వచ్చిన సమస్యలు
- జమ్మికుంట ప్రభుత్వ జూనియర్ క ళాశాలలో మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఇబ్బంది పడతా ఉన్నారు.
- సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ (ప్రజాపంథా)పి డి యస్ యూ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్



కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 28/అక్షరం న్యూస్:
ప్రభుత్వ విద్య సమస్యల సుడిగుండంలో చిక్కుకొని వెలవిల్లాడుతుందని, జమ్మికుంట పట్టణ ప్రాంతంలో ఉన్న వసతి గృహాలు అస్తవ్యస్తంగా మారిపోయాయని మరమ్మత్తులు లేక శిధిలావస్థలో ఉన్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని పి డి యస్ యూ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ అన్నారు. పిడి ఎస్ యు ఆధ్వర్యంలో నిర్వహించే విద్యార్థి పోరుభాట యాత్రలో సందర్భంగా పట్టణంలో వివిధ వసతి గృహాలు సందర్శించారు. ఈ సందర్భంగా వెలుగులోకి వచ్చిన సమస్యలను వారు పేర్కొన్నారు. ఎస్సీ, బీసీ కులాల వసతి గృహాలు మురికి వాడలుగా మారిపోయాయని మరుగుదొడ్లు శుభ్రంగా లేక ఉన్నవి శిథిలావస్థలో ఉండి విద్యార్థుల కాళ్ళు కృత్యాలకు ఆటంకం కలుగుతుందని వర్షాకాలం కావడంతో విద్యార్థులు తీవ్ర మనోవేదన గురవుతున్నారని తెలిపారు. వర్షాలు తీవ్రమవ్వడంతో వర్షపునీరు వసతి గృహాలలోకి వచ్చి చేరడంతో విద్యార్థులు వసతి గృహాలు కాలిచేయాల్సిన పరిస్థితి దాపురించిందని అన్నారు. కొన్ని ఏళ్ల సంవత్సరాల నుండి భవనాలకు రంగులు లేక పాకురు పట్టి భవనాలు కల తప్పాయని అన్నారు. కనీసం విద్యార్థులకు సురక్షిత మంచినీటి లేని పరిస్థితి ఉందని తెలిపారు. జమ్మికుంట బీసీ స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్ అద్దె భవనంలో కొనసాగుతుందని విద్యార్థులకు సొంత భవనం ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. దారుణంగా వసతి గృహాలు,కళాశాలలు ఉంటే ప్రభుత్వం మాత్రం ఏమాత్రం సరిపడ నిధులు కేటాయించకుండా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని వారు అన్నారు. రేవంత్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం విద్యారంగానికి తగిన నిధులు కేటాయించాలని అన్నారు. ఇప్పటికే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లు విడుదల చేయాలని,ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని, పాఠశాలలో నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్న ఉంచాలి. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల్ పిడిఎస్యు నాయకులు రాహుల్ ఋుతుకేశ్వర్ , రిత్విక్ ,వినయ్ ,అనిల్ కుమార్ , శివకుమార్, హరిప్రసాద్ ,ప్రశాంత్ హరీష్ , ప్రశాంత్ , అజయ్ , విష్ణువర్ధన్ , సిద్దు ,సాత్విక్ , నగేష్ , అనిల్ ,మహేష్ ,సాయి కృష్ణ ,సదానందం,రాజ్ కుమార్ ,అభిజిత్ ,మారుతి ,రాకేష్, అఖిల్ ,నరేష్, జస్వంత్ ,నాగేష్ ,హరినాథ్ ,విష్ణు, బన్నీ, వంశీ, జీవన్ తరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**అధికారులు లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలి.**

**సామాజిక కార్యకర్త సబ్బాని వెంకట్**



కరీంనగర్/హుజురాబాద్/ఆగస్టు 28/అక్షరం న్యూస్: -రాష్ట్రవ్యాప్తంగా అతి భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా హుజురాబాద్ నియోజకవర్గం లోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అత్యఅవసరం ఉంటే తప్ప ఎవరు ఇండ్ల నుండి బయటకు రావద్దని సబ్బని వెంకట్ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడు తూ అన్ని మండలాల ప్రభుత్వ అధికారులు భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకుని పట్టణాల్లో, గ్రామాల్లో వరద నీరు చేరే ప్రాంతాలను ఎప్పటి కప్పుడు పరిరక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉం డాలని కోరారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయక మండపాలు ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# కేసుల విచారణ..తీర్పుల్లోనూ గడువు విధించాలి !



హైదరాబాద్,ఆగస్టు 28 మన న్యాయవ్యవస్థ ఇంకా బ్రిటిష్ కాలంనాటి పరిస్థితులకు అనుగుణంగానే సాగుతోంది. న్యాయ వ్యవస్థతో పాటు చట్టాలు, శిక్షల్లో భారతీయీకరణ జరగాల్సి ఉంది. కొత్త చట్టాలు ప్రవేశ పెట్టిన దరిమిలా దీనిపై చర్చ చేయాలి. రాజకీయ నాయకుల నేరాలకు సంబంధించి ఇటీవల పార్లమెంటులో రాజ్యాంగ సవరణ ప్రవేశ పెట్టిన దరిమిలా అనేక అంశాలపై చర్చించాలి. అలాగే గవర్నర్లు, రాష్ట్రపతి బిల్లుల ఆమోదంలో కాల పరిమితి విధించిన సుప్రీం కోర్టు, తన విషయంలోనూ పరిమితి విధించుకోవాలి. ఏళ్ల తరబడి కేసులు నడవడం, తీర్పులు వచ్చే సరికి కొందరు మరణించడం జరుగుతోంది. ఒక్కో కేసు పరిమిత కాలంలో ముగించేలా సంస్కరణలు రావాలి. ఏ కేసయినా ఏడాదికి మించకుండా చూడాలి. సిబిఐ, ఇడి దాడుల కేసుల్లో కూడా సత్వర విచారణ జరగడం లేదు. ఎపికి సంబంధించి వివేకా హత్య కేసు ఆరేడేళ్లుగా ఎటూ తేలలేదు. సిబిఐ విచారణ జరిపినా దోషులు ఎవ్వరన్నది తేల్చలేదు. ఇకపోతే జగన్ ఐదేళ్లు బెయిల్ మీద ఉంటూ పాలన చేశారు. అనేక కేసులు ఇంకా కొలిక్కి రాలేదు. కెసిఆర్ అవినీతిపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఎలూ తేల్చలేదు. సత్వరంగా కేసులను విచారించి దోషులకు కేసు పడేలా చేయాలి. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేసులో పరస్పర విరుద్ధ తీర్పులు ఇవ్వడమే గాకుండా 17 ఏళ్లుగా కోర్టులో నానింది. రాజకీయ నాయకుల కేసుల విషయంలో మరీ త్వరగా తీర్పులు రావాలి.ఎందుకంటే పెరుగుతున్న నేరాలు, కొత్తకొత్త మోసాలు, ఐటి మోసాలు, అత్యాచారాలు వంటి వాటిని పరిశీలించి చట్టాల ను మార్పు చేసుకోవాల్సి ఉంది. హత్యాచారం ఘటనలు మళ్లీ మ్లీ జరుగుతూనే ఉన్నాయి. అత్యాచారాలపై ప్రజల్లో భయం లేకుండా పోతున్నది. లిక్కర్ కేసులో సత్వర విచారణ సాగడం లేదు. నేతల అవినీతిపైనా విచారణ సాగడం లేదు. ఇప్పటివరకు పనిచేసిన న్యాయమూర్తులు ఆయా సందర్భాల్లో తమ విలువైన సూచనలు చేశారు. వాటిని సలహాలుగా తీసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు సాగాలి. ప్రజలకు ఏంచేస్తే సత్వర న్యాయం అందుతుందో ఆలోచించాలి. అవసరమైతే మాజీ ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తుల సలహాలు తీసుకోవాలి. ప్రతిపేదవాడికి న్యాయం అందించడమే న్యాయమూర్తి ప్రధాన లక్ష్యం కావాలి. దేశంలో న్యాయం పట్ల జరుగుతున్న ఆలస్యాన్ని గుర్తించి సత్వర న్యాయం అందేందుకు అసవరమైన చర్యలను చేపట్టాలి. నిర్ణత కాలంలోగా న్యాయ విచారణలు, తీర్పులు వచ్చేలా నట్టబద్దం చేసుకోవాలి. ఇదే సందర్భంలో పెండింగ్ కేసులు సమస్యగా మారాయని కూడా గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలి. ప్రతి తీర్పులోనూ ప్రజలకు న్యాయం జరిగిందన్న భావన కలగించాలి. రాజకీయ నాయకుల కేసుల విషయంలో త్వరగా విచారణ జరిపి శిక్షలు వేస్తే మంచిది. కోర్టు తీర్పులను అమలు చేయని ప్రభుత్వాలపై కఠిన చర్యలకు అవకాశం ఉండాలి. ఇటీవల పలువురు సుప్రీం చీఫ్ జస్టిస్‌లుగా పనిచేసిన వారు న్యాయవ్యవస్థలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారు. ఇవన్నీ కూడా పేదలకు సత్వర న్యాయం అందాలన్న తపనతో చేసినవే తప్ప మరోటి కాదు. భారత న్యాయ వ్యవస్థ సాధారణ ప్రజలకు ఎంతో దూరంలో నిలిచిందన్న ఆరోపణల్లో వాస్తవాలను గుర్తించాలి. ఇప్పటికీ కోట్ల మంది అణగారిన వర్గాల ప్రజలకు న్యాయ సహాయం అవసరం ఉంది. తమకు అన్యాయం జరిగిందని భావించిన ప్రతి వారూ కోర్టులకు వెళ్లడం లేదు. ఎందుకంటే కోర్టులకు వెళితే తేలేదేమీ లేకపోగా అనవసర కాలయాపన, డబ్బులు దండగ అన్న భావనలో ప్రజలు ఉన్నారు. అవసరమైన వెంటనే న్యాయ వ్యవస్థను ఆశ్రయించడానికి ఇంకా వారు జంకుతూనే ఉన్నారు. న్యాయవ్యవస్థ రాజ్యాంగబద్ధమైన విధులు నిర్వర్తి స్తున్నప్పటికీ నిర్ణీత కాలవ్య వధిలో కోర్టుల్లో కేసులు తేలడంలేదు. తీర్పులు వచ్చాక అమలు కావడం

లేదు.అంబేద్కర్ మహాశయుడి ఆలోచనలకు అందని విధంగా మన రాజకీయాలు మారుతున్నాయి. సామాన్యులకు న్యాయం అందకుండా పోతోంది. నిరంతరం రాజకీయ కేసులు తప్ప సామాన్యుల పక్షాన న్యాయవ్యవస్థ బలంగా నిలబడడం లేదు. నేటికీ ఎందరో చేయని నేరాలకు జైళ్లలో మగ్గుతున్నారు. ఇలాంటి వారిని ఎలా బయటకు తీసకుని వస్తారన్నది కూడా ముఖ్యం. అలాగే ఎలాంటి కేసునైనా కనీసం 3నెలల్లో ముగించి తీర్పును ఇచ్చేలా కఠిన చట్టాలను అమలు చేయాలి. తెలంగాణలో పలువురు ఎమ్మెల్యేలపై అనర్హత కేసును మూడు నెలల్లో తేల్చాలని సుప్రీం ఆదేశించింది. నిజానికి ఎన్నికలయిన ఓ నెలరోజుల్లోగా ఎన్నికైన ప్రజాప్రతినిధులపై ఏవైనా కేసులు ఉంటే తేల్చేయాలి. ఏళ్లతరబడి కేసునలు నాన్చేయడం వల్ల ఐదేళ్ల పుణ్యకాలం గడిచిపోతోంది. చిట్టచివరకు ఎన్నికల ముందు తీర్పులు వ్యతిరేకంగా వచ్చినా చేయగలిగేది ఏమీ లేదు. కనుక వీటిపైనా దృష్టి సారించాల్సి ఉంది. న్యాయవ్యవస్థలో సమూల మార్పులు జరగాలని గుర్తు చేసుకోవాలి.

## ఓజి సువ్వి..సువ్వి పాట విడుదల




పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న సినిమా 'ఓజీ'. పవన్ సరసన ప్రియాంకా మోహన్ నటిస్తున్నారు. గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్‌గా సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. వినాయక చవితి సందర్భంగా తాజాగా ఈ సినిమా నుంచి 'సువ్వి.. సువ్వి' పాటను చిత్రబృందం విడుదల చేసింది. 'ఉండిపో ఇలాగా.. తోడుగా.. నా మూడు ముళ్లలాగా' అంటూ సాగే లిరిక్స్ కల్యాణ్ చక్రవర్తి రాయగా.. శ్రుతి రంజనీ ఆలపించారు.

## కొత్త లోక ట్రైలర్ విడుదల




ప్రేక్షకులను అలరించేందుకు మరో ఫాంటసీ థ్రిల్లర్ రాబోతోంది. కల్యాణి ప్రియదర్శన్ , నస్లేన్ ప్రధాన పాత్రల్లో డామినిక్ అరుణ్ తెరకెక్కించిన చిత్రం 'కొత్త లోక' తొలిభాగం 'కొత్త లోక: చంద్ర' పేరుతో ఈ నెల 29న బాక్సాఫీసు ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఇప్పటికే మలయాళం ట్రైలర్ రిలీజ్ చేసిన చిత్ర బృందం తెలుగు ట్రైలర్ ను మంగళవారం విడుదల చేసింది. ఇందులో సూపర్ పవర్స్ ఉన్న లోకగా కల్యాణి కనిపించారు. వేరే ఊరికి వెళ్లిన లోక.. ఎందుకు తన పద్ధతి మార్చుకోవాల్సి వచ్చింది? ఆమెకు ఎదురైన సవాళ్లేంటి? తదితర అంశాలతో సినిమాని తెరకెక్కించనట్టు– –ట్రైలర్ చూస్తూ అర్థమవుతోంది.

## మోహన్ లాల్ మూవీ ట్రైలర్ విడుదల




మలయాళ ప్రముఖ నటుడు మోహన్‌లాల్ హీరోగా తెరకెక్కిన తాజా చిత్రం 'హృదయపూర్వం' . మాళవికా మోహనన్, సంగీత్ ప్రతాప్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. సత్యన్ అంతికాడ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్ర బృందం –ట్రైలర్ ను రిలీజ్ చేసింది.

## 98వ ఆస్కార్ ఎంట్రీ సాధించిన పాపా బుకా

కోలీవుడ్ ప్రముఖ దర్శకుడు పా. రంజిత్ సహ నిర్మాతగా వ్యవహరించిన 'పాపా బుకా' 98వ ఆస్కార్ పురస్కారాల పోటీకి ఎంట్రీ సాధించింది. పపువా న్యూ గినీ దేశం నుంచి అర్హత పొందిన తొలి సినిమాగా రికార్డు నెలకొల్పింది. ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో ఇది పోటీ–పడనుంది. పపువా న్యూ గినీకి చెందిన నోయెలెన్ తౌలాతో కలిసి పా. రంజిత్ , అక్షయ్ కుమార్ పరిజా, ప్రకాశ్ బరే సంయుక్తంగా నిర్మించిన చిత్రమిది. మూడు జాతీయ అవార్డులు అందుకున్న మలయాళ దర్శకుడు బిజుకుమార్ దమోదరన్ తెరకెక్కించడం విశేషం. తమ దేశానికి స్వాతంత్య్రం వచ్చి 50 ఏళ్లు పూర్తికాబోతున్న సందర్భంగా నోయెలెన్.. భారతీయులతో కలిసి ఈ చిత్రాన్ని నిర్మించారు. పా.రంజిత్ సోషల్ మీడియా వేదికగా ఆనందం వ్యక్తం చేశారు. తమ నిర్మాణ సంస్థ నీలం ప్రొడక్షన్స్ గర్వించదగ్గ క్షణమని పేర్కొన్నారు. 'పాపా బుకా' కథను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన వారితో కలిసి పని చేయడాన్ని గౌరవంగా భావిస్తున్నా నన్నారు. పపువా న్యూ గినీ సినిమాకు ఇది ఒక చరిత్రాత్మక క్షణం. 'పాపా బుకా'.. మన కథలు, మన సంప్రదాయాలను ప్రతిబింబిస్తుంది. అకాడమీ అవార్డుల వేదిక ద్వారా ప్రపంచానికి ఈ చిత్రాన్ని అందించనున్నందుకు ఆనందంగా ఉందని పపువా న్యూ గినీ ఆస్కార్ సెలక్షన్ కమిటీ– ఛైర్మన్ డాన్ నైల్స్ పేర్కొన్నారు. రెండో ప్రపంచ యుద్ధంలో.. పీఎన్‌జీలో పోరాడిన భారతీయ సైనికుల గురించి చాటి చెప్పే చిత్రమిది. పీఎన్‌జీ దేశస్థుడుతో కలిసి భారతీయ నటు–లు రీతాభరి చక్రవర్తి, ప్రకాశ్ బరే తదితరులు నటించారు. ఈ సినిమా సెప్టెంబరు 19న విడుదల కానుంది.

# టాలీవుడ్ హీరోయిన్‌తో పృథ్వీ షా డేటింగ్

టీమిండియా క్రికెటర్ పృథ్వీ షా మరోసారి వార్తల్లో నిలిచాడు. రూమర్డ్ గర్ల్ ఫ్రెండ్, టాలీవుడ్ హీరోయిన్ అకృతి అగర్వాల్‌తో కలిసి వినాయక చవితి పూజల్లో పాల్గొన్నాడు. ఇందుకు సంబంధించిన ఫొటోస్ అకృతి తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఇద్దరూ గణేశుడి విగ్రహం పక్కన నిలబడి ఉన్న ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయింది. పెయిర్ బాగుంది అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. అకృతి అగర్వాల్ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్. కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో టిక్‌టాక్‌లో డ్యాన్స్ వీడియోలు చేసి పాపులర్ అయ్యారు. దేశంలో టిక్‌టాక్ నిషేధించబడిన తర్వాత ఆమె ఇన్‌స్టాగ్రామ్‌పై దృష్టి పెట్టారు. ఇప్పుడు ఆమెకు 3.3 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. యూట్యూబ్ ఛానెల్‌కు 88 .8 వేలమంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. ఈ ఏడాది ఆరంభంలో విడుదలైన 'త్రిముఖ' అనే టాలీవుడ్ మూవీలో ఆకృతి హీరోయిన్‌గా నటించారు.బాలీవుడ్ ఆరంగేట్రంకు సిద్ధమవుతున్నారు. ఫామ్ కోల్పోయిన ప్రథ్వీ షా భారత జట్టులో చోటు కోల్పోయాడు. ముంబై క్రికెట్ అసోషియేషన్‌కు టాటా చెప్పిన అతడు.. ప్రస్తుతం మహారాష్ట్రకు ఆడుతున్నాడు. బుచ్చిబాబు



టోర్నీ 2025లో ఆడుతున్న ప్రథ్వీ షా.. ఛత్తీస్‌ఘడ్ (111)పై సెంచరీ చేశాడు. తమిళనాడుపై కూడా హాఫ్ సెంచరీ బాది సత్తాచాటాడు.లక్నోకు చెందిన అకృతి అగర్వాల్.. ముంబైలో చదువుకుంది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా కెరీర్ ప్రారంభించి నటిగా మారింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెకు 3.3 మిలయన్ల ఫాలోవర్లు ఉన్నారు. ఇటీవల విడుదలైన త్రిముఖ చిత్రంలో కూడా ఆమె నటించింది. అకృతి అగర్వాల్‌కు సొంతంగా ఓ యూట్యూబ్ ఛానెల్ కూడా ఉంది. పృథ్వీ షా, ఆకృతి గతంలో చాలా సార్లు కలిసి కనిపించారు. జులైలో పృథ్వీ షా షేర్ చేసిన ఓ ఫొటో కింద అకృతి కామెంట్ చేసింది. అప్పుడే ఈ ఇద్దరి మధ్య ప్రేమాయణం నడుస్తున్నట్లు పుకార్లు మొదలయ్యాయి. తాజాగా ఈ ఇద్దరూ కలిసి గణపతి పూజ చేయడం తో ఈ వార్తలకు బలం చేకూరింది. పృథ్వీ షా గతం లో ప్రాచీ సింగ్, నిధి తపాడియాతో కూడా డేటింగ్ చేసినట్లు వార్తలు వచ్చాయి. అండర్ 19 ప్రపంచకప్ విజయంతో భారత క్రికెట్‌లోకి దూసు కొచ్చిన పృథ్వీ షా అంతే వేగంగా దూరమ య్యాడు.

గాయాలు, ఫిట్‌నెస్ సమస్యలతో పాటు చెడు స్నేహాలు పృథ్వీ షా కెరీర్‌ను నాశనం చేశాయి. ఐపీఎల్ 2025 సీజన్ మెగా వేలంలో అతను అన్‌సోల్డ్‌గా నిలిచాడు. దేశవాళీ క్రికెట్‌లో ముంబై జట్టు నుంచి తప్పుకున్న పృథ్వీ షా మహారాష్ట్ర తరఫున తన ప్రయాణాన్ని ఘనంగా ప్రారం భించాడు. తమిళనాడు వేదికగా సాగుతున్న బుచ్చిబాబు టోర్నీలో మహారాష్ట్ర తరఫున అరంగేట్ర మ్యాచ్‌లోనే శతకంతో చెలరేగాడు.


## 34 బంతుల్లోనే 73 పరుగులు

### కరీబియన్ ప్రీమియర్ లీగ్‌లో రికార్డు

### షెపర్డ్ అద్భుతమైన ప్రదర్శన

వెస్టిండీస్ డొమెస్టిక్ టీ20 లీగ్ కరీబియన్ ప్రీమియర్ లీగ్ లో రేర్ ఫీట్ నమోదైంది. విండీస్ స్టార్ బ్యాటర్ రొమారియో షెపర్డ్ విధ్వంసం సృష్టించాడు. కేవలం ఒకే బంతికి 20 పరుగులు నమోదు షెపర్డ్ చేసి అరుదైన రికార్డ్ కొట్టాడు. అతడి విధ్వంసానికి తమ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 202 పరుగుల భారీ స్కోర్ సాధించింది. 13వ ఎడిషన్ కరీబియన్ ప్రీమియర్ లీగ్‌లో షెపర్డ్? అద్భుతమైన ప్రదర్శనతో ఔరా అనిపించాడు. గయానా అమెజాన్ వారియర్స్ - సెయింట్ లూసియా మధ్య తాజాగా మ్యాచ్ జరిగింది. అమెజాన్ వారియర్స్?కు ప్రాతినిధ్యం వహిస్తున్న షెపర్డ్ ఈ మ్యాచ్?లో విధ్వంసం సృష్టించాడు. 34 బంతుల్లోనే 73 పరుగులతో నాటౌట్?గా నిలిచాడు. ఈ క్రమంలోనే ఒక ఓవర్?లో సింగిల్ బంతికి షెపర్డ్ 20 పరుగులతో రఫ్ఫాడించాడు. తొలి ఇన్నింగ్స్?లో సెయింట్ లూసియా బౌలర్ ఓషేన్ థామస్ 15వ ఓవర్ బౌలింగ్?కు దిగాడు. ఆ సమయంలో క్రీజులో షెపర్డ్ ఉన్నాడు. ఈ ఓవర్‌లో రెండో బంతి తర్వాత, థామస్ వరుసగా రెండు నో బాల్స్ వేశాడు. క్రీజులో ఉన్న షెపర్డ్ ఈ రెండు నో బాల్ బంతులను సిక్సర్లుగా మలిచాడు. ఆ తర్వాత ఫ్రీ హిట్ బంతిని కూడా షెపర్డ్? సిక్స్?గా మలిచాడు. అతడు రెండు నో బాల్ బంతులతోపాటు ఫ్రీ హిట్‌కు కలిపి 3 సిక్సర్లు కొట్టాడు. దీంతో ఆ ఒక్క బంతికే ఎక్స్?ట్రాలు కలిపి 20 పరుగులు వచ్చాయి. దీని కారణంగా, ఒకే బంతికి 20 పరుగులు వచ్చాయి. రొమారియో షెపర్డ్ ఇన్నింగ్స్?లో 5 ఫోర్లు, 7 సిక్సర్లు ఉండడం విశేషం. రొమారియో షెపర్డ్?తోపాటు, గయానా అమెజాన్ వారియర్స్ తరపున ఇఫ్తికార్ అహ్మద్ (33 పరుగులు), బెన్ మెక్‌డెర్మాట్ (30), షాయ్ హెూప్ (23 పరుగులు) చేశారు.

# ఘాటి ప్రమోషన్లలో కనిపించని అనుష్క




పాన్–ఇండియా స్థాయిలో భారీ అంచనాలతో 'ఘాటి' అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమా సెప్టెంబర్ 5న థియేటర్లలో రిలీజ్‌కి సిద్ధమవుతోంది. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో యాక్షన్ క్రైమ్ డ్రామా, గంజాయి మాఫియా నేపథ్యంలో రూపొందుతున్న ఈ మూవీలో అనుష్క ఓ శక్తివంతమైన గిరిజన మహిళ గా కనిపించనుంది. ఇప్పటికే ఈ సినిమా ఫస్ట్ లుక్‌లో అనుష్క అదిరిపోయే గెటప్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఫ్యాన్స్‌లో ఫుల్ హైప్ నెలకొంది. అయితే ఈ మధ్య కాలంలో సినిమాతో పాటు– ప్రమెషన్స్ విషయంలో కూడా ప్రతి ఒక్క మూవీ టీం చాలా కష్టపడుతున్నారు. కానీ, 'ఘాటి' ప్రమోషన్స్‌లో అనుష్క కనిపించకపోవడం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. అయితే..

ఈ విషయంపై నిర్మాత స్పష్టత ఇచ్చారు.. అనుష్క ప్రమోషన్స్‌లో పాల్గొనబోనని షూటింగ్‌కు ముందే స్పష్టంగా తెలిపింది. ఆ మేరకు ఒప్పందం కూడా కుదిరిందని తెలిపారు. దీంతో ఆమె ఎందుకు ప్రమోషన్స్‌కు దూరంగా ఉన్నది? అనే ప్రశ్న పై టాలీవుడ్ వర్గాల్లో రూమర్లు వినిపిస్తున్నాయి. వ్యక్తిగత కారణాలా, లేదా ఇతర సినిమాల కమిట్‌మెంట్స్ కారణమా అన్నది తెలిడం లేదు. ప్రీరిలీజ్ ఈవెంట్‌కు అయినా అనుష్క హాజరేయేనా? అనే అంశం ఫ్యాన్స్‌లో చర్చనీయాంశంగా మారింది. అంటే దీని బట్టి సినిమా షూటింగ్ వరకు మాత్రమే అనుష్క కమిటైనట్లు–, ప్రమోషన్, సక్సెస్ మీట్‌లకు హాజరు కారని స్పష్టంగా తెలుస్తోంది. కానీ అనుష్క హాజరు కాలేకపోయినా, ఘాటి టీమ్ దేశవ్యాప్తంగా ప్రమోషన్లకు సిద్దంగా ఉంది.

## కొలువుదీరిన గణనాథులు



కరీంనగర్ /చిగురు మామిడి /ఆగస్టు 27 (అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండల వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. వాడవాడలా గణపతి విగ్రహాలు ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాలను నిర్వాహకులు ఆకర్షణీయంగా రూపొందించారు. ఇందుర్తి గ్రామంలోని యువసేన యూత్ ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత కాంతల మౌనిక తిరుపతి రెడ్డి, లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్, యువసేన యూత్ అధ్యక్షులు గాదె రఘు నాథ్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు కంతాల శ్రీనివాస్ రెడ్డి సునీత, బందెల శ్రీనివాస్, కూన రామ స్వామి,హన్మాండ్ల శ్రీనివాస్ రెడ్డి, పున్నం సంపత్, గుడి కందుల దాసు, కంది మల్లారెడ్డి (లడ్డు), సుధగొని శ్రీనివాస్, శ్రీధర్ తదితరులు ఉన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609